




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 117 | ఆదివారం 1 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 117 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 1 SUNDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00


## ఆ విషయంలో ధనిక రాష్ట్రాల కంటే ఏపీనే గ్రేట్: సీఎం చంద్రబాబు

కాట్రేనికోన : ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరులో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. అనంతరం చెయ్యేరులో ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. పింఛన్లు పెంచుతామని చెప్పి... ఇచ్చినమాట నిలబెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఫించన్లను రూ. 3వేల నుంచి రూ. 4 వేలకు పెంచామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పింఛన్ల కోసం రూ. 34వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. పేదలకు ఎప్పటికప్పుడు పింఛన్లు పెంచిన ఘనత టీడీపీకే దక్కుతుందని ముఖ్యమంత్రి అన్నారు. మూడు నెలలకు ఒకసారి ఇచ్చే పింఛన్లలో అదనంగా 9,176 మందికి ఇచ్చామన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్లు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రతినెలా 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులతో పాటు 64 లక్షల మంది పింఛన్ దారులకు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ఇక, గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని చంద్రబాబు విమర్శించారు. కానీ,



కూటమి ప్రభుత్వం 71,380 మందికి వితంతు ఫించన్లు ఇచ్చినట్లు వెల్లడించారు. ధనిక రాష్ట్రాల కంటే ఏపీలోనే ఎక్కువ పింఛన్లు ఇస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ, మహారాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే అధిక పింఛన్లు పంపిణీ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. డయాబెటీస్ కారణంగా కాలు కోల్పోయిన పోలిశెట్టి దుర్గాప్రసాద్ అనే వ్యక్తికి కూడా ఈ నెల నుంచే పింఛన్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, 16,347 టీచర్ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశానని, దాని అమలు చేసే దిశగా త్వరితగతిన ముందుకు వెళుతున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

## జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల్లోనే సరుకులు

### దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ అందించే సౌకర్యం

### గత ప్రభుత్వ ఇంటింటి రేషన్ విధానంపై పవన్ విమర్శలు



అమరావతి: రాష్ట్రంలోని పేద కుటుంబాలకు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతినెలా ఒకటో తేదీ నుంచి పదిహేనో తేదీ వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయని పవన్ వివరించారు.గత ప్రభుత్వం పేదలకు రేషన్ సరుకులు అందించే చౌకధరల దుకాణాలను మూసివేసిందని పవన్ విమర్శించారు. "ఇంటింటికీ సరుకులు అందిస్తామని చెప్పి, రూ.1,600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారు. అయితే, ఇంటింటికీ ఇవ్వడం మానేసి, నెలలో ఒకటి రెండు రోజులు మాత్రమే ప్రధాన కూడళ్లలో వాహనాలు నిలిపి సరుకులు పంపిణీ చేయడంతో ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడ్డారు" అని ఆయన అన్నారు. రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకోవాల్సి వచ్చిందని, చిరుద్యోగాలు చేసుకునేవారు సెలవులు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మిగిలిన రేషన్ బియ్యం, ఇతర సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపిందని పవన్ తెలిపారు. ఈ విచారణలో భాగంగా వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖపట్నం ఓడరేవుల్లో పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకే, తిరిగి చౌకధరల దుకాణాల ద్వారానే పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన స్పష్టం చేశారు.ఈ కొత్త విధానంలో భాగంగా, దివ్యాంగులు మరియు 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పేద ప్రజలకు సక్రమంగా, సకాలంలో నిత్యావసరాలు అందేలా చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.

## ఎన్నికలకు ముందొకసారి.. ఇప్పుడు మళ్లొకసారి




అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఘాటు విమర్శలు చేశారు.ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం తప్ప ఈ ఏడాది పాలనలో ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించలేదని ఆయన విమర్శించారు. టీడీపీ అట్టహాసంగా నిర్వహించిన మహానాడు ఒక ఫార్స్‌లా ముగిసిందని ఎద్దేవా చేశారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.ఎన్నికలకు ముందు ఒకసారి.. ఇప్పుడు మహానాడు ద్వారా మరోసారి ప్రజలను మోసం చేయడానికి టీడీపీ ప్రయత్నించిందని మండిపడ్డారు. మహానాడు ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం ఏ చెప్పిందో స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఏడాది అసమర్థ పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, సభ్యత మరిచి దారుణమైన భాషతో వ్యక్తిగత దూషణలు చేసేందుకే మహానాడును పరిమితం చేశారని ధ్వజమెత్తారు.చివరికి రాష్ట్రంలో పదోతరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల జవాబుపత్రాలను కూడా సరైన విధంగా మూల్యాంకనం చేయించలేని స్థాయికి విద్యా శాఖను తీసుకువెళ్ళిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ చేతకాని ప్రభుత్వంలో విద్యార్థులకు సైతం దారుణమైన అన్యాయం జరగడం అత్యంత బాధాకరమని అన్నారు.మహనాడు సాక్షిగా ప్రజలకు హామీ ఇచ్చిన పథకాలను ఎప్పుడు, ఏ తేదీల్లో అమలు చేస్తామో ఎందుకు చెప్పలేక పోయారు? తమ ప్రభుత్వం హాయంలో తాము ఏం చేశామో ఇప్పటికీ గట్టిగా చెప్పగలమని బొత్స సత్యనారాయణ అన్నారు. వైఎస్ఆర్ జిల్లా పేరును కడప జిల్లాగా మార్చుకున్నారని, ఎన్టీఆర్ జిల్లాను కూడా ఎన్టీఆర్ విజయవాడ జిల్లాగా కూటమి ప్రభుత్వం మారుస్తుందా? అని ప్రశ్నించారు.పదో తరగతి పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థులు రీ వెరిఫికేషన్ పెట్టుకుంటే వారికి ఏకంగా 90 మార్కులు వచ్చాయని, ఇటువంటి పరిస్థితిని ఎప్పుడైనా చూశామా? అని బొత్స ఆవేదన వ్యక్తం చేశారు. 16,000 మంది తమ పేపర్లను కరెక్షన్ చేయించుకుంటే దానిలో అధికశాతం అస్తవ్యస్తంగా పేపర్ల మూల్యాంకనం చేసినట్లుగా తేలిందని చెప్పారు.పదోతరగతి విద్యార్థుల జవాబు పత్రాలను ఎంత దారుణంగా దిద్దారనేది అర్థమౌతోందని బొత్స చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షల రీవాల్యుయేషన్‌పై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఇందులో ఎటువంటి తప్పులు చేశారో కనీసం సమీక్ష అయినా చేసుకున్నారా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.విద్యాశాఖ అసమర్థత కారణంగా విద్యార్థులు ఎంత క్షోభకు గురయ్యారో అర్థం చేసుకోవాలని కోరారు. ఈ వ్యవహారానికి బాధ్యులైన వారిపై ఏం చర్యలు తీసుకున్నారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా కనీసం 14 రోజులు జవాబు పత్రాలను దిద్దేవారన, కూటమి ప్రభుత్వంలో మాత్రం తొమ్మిది రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేశారని బొత్స అన్నారు.

## గాలి మాదిరే లిక్కర్ కేసులో జగన్ జైలుకు వెళతారు: ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

అమరావతి: లిక్కర్ స్కామ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండ్ కో కూడా మైనింగ్ కేసుల్లో గాలి జనార్దన్ రెడ్డి తరహాలోనే జైలుకు వెళ్లడం ఖాయమని అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ సంచలన ఆరోపణలు చేశారు. అనంతపురం నగరంలోని పలు కాలనీల్లో ఈరోజు ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కడపలో ఇటీవల జరిగిన మహానాడుకు 7 నుంచి 8 లక్షల మంది ప్రజలు హాజరై అత్యంత విజయవంతం చేశారని దగ్గుబాటి ప్రసాద్ తెలిపారు. ఈ ప్రజా స్పందన చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మైండ్ బ్లాంక్ అయిందని, ఏం చేయాలో తెలియక 'వెన్నుపోటు దినోత్సవం' అంటూ హడావుడి చేస్తున్నారని ఆయన విమర్శించారు. తాము జూన్ 4వ తేదీన 'విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు' అనే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.గతంలో మైనింగ్ కేసుల్లో గాలి జనార్దన్ రెడ్డి, రాజగోపాల్, ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి వంటి వారు జైలుకు వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు వెలుగుచూస్తున్న లిక్కర్ స్కామ్‌లో కూడా ధనుంజయ రెడ్డి, గోవిందప్పలతో పాటు జగన్ కూడా జైలుకు వెళ్లక తప్పదని దగ్గుబాటి ప్రసాద్ జోస్యం చెప్పారు.

## అమరావతిలో క్వాంటం వ్యాలీ..


### ఎంవోయూను ర్యాటిఫై చేస్తూ ఉత్తర్వులు



అమరావతి: అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ ఏర్పాటుపై ఏపీ ఐటీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ ఎంవోయూను ర్యాటిఫై చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.దీని నిర్మాణానికి మూడు సంస్థలతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. టీసీఎస్, ఎల్అండ్‌టీ, ఐబీఎం సంస్థలు దీన్ని నిర్మించనున్నాయి.క్వాంటం పార్క్‌లో ఐబీఎం.. 156 క్యూబిట్ క్వాంటం సిస్టం-2ను ఏర్పా టు చేయనుంది. టీసీఎస్ క్వాంటం కంప్యూటింగ్ సర్వీ సెస్, సొల్యూషన్స్ సేవలు, క్వాంటంపై పరిశోధన, హైబ్రిడ్ కంప్యూటింగ్ స్ట్రాటజీస్ అందిం చనుంది. క్లైంట్ నెట్‌వర్క్, స్టార్టప్‌ల నిర్వహణకు ఇంజినీరింగ్ నైపుణ్యా లను ఎల్అండ్‌టీ అందించనుంది. 2026 జనవరి 1 నాటికి క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ సిద్ధం కానుంది.

## ఏపీ మద్యం కుంభకోణం కేసు..

### రెండో రోజు నిందితుల విచారణ




అమరావతి: ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితులు, మాజీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితులైన నలుగురిని సిట్ రెండో రోజు కస్టడీకి తీసుకుంది. ఐటీ శాఖ మాజీ సలహాదారు రాజ్ కెసిరెడ్డి, సీఎంవో మాజీ కార్యదర్శి, విశ్రాంత ఐఏఎస్ అధికారి కె.ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ పి.కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను అధికారులు ప్రశ్నిస్తున్నారు.విచారణకు ముందు విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సిట్ కార్యాలయానికి తరలించారు. సాయంత్రం 6 గంటల వరకు నిందితులను విచారించనున్నారు.ఈ కేసులో ఈ నలుగురిని రెండు రోజుల పాటు సిట్ కస్టడీకి ఇస్తూ విజయవాడ ఏసీబీ న్యాయస్థానం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్ర, శనివారాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకూ నలుగురినీ కస్టడీలో విచారించేందుకు అనుమతిచ్చింది. కుంభకోణంలో కొల్లగొట్టిన సొత్తు చివరిగా ఎక్కడికి చేరిందో వీరికి తెలుసని, 'అంతిమ లబ్ధిదారు'కు డబ్బు చేర్చడంలో వీరు కీలకంగా వ్యవహరించారని గుర్తించిన సిట్.. ఆ కోణంలో ప్రశ్నించేందుకు సిద్ధమవుతోంది. కుట్రకు రూపకల్పన, అమలు, ముడుపుల వసూళ్లు, ఆ మొత్తాల్ని 'బిగ్‌బాస్'కు, ఆయన సతీమణికి చేర్చడంలో ఈ నలుగురి పాత్రపై ఇప్పటికే కొన్ని కీలక ఆధారాల్ని సేకరించిన దర్యాప్తు అధికారులు.. వాటి ఆధారంగా మరింత లోతుగా వివరాలు రాబట్టనున్నారు.

## ఎన్ని కూలాయన్నది కాదు, ఎందుకు కూలాయన్నదే ముఖ్యం

### భారత ఆర్మీ చీఫ్..



న్యూఢిల్లీ : పాకిస్థాన్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో తమ యుద్ధ విమానాలు కొన్నింటిని కోల్పోయినట్లు భారత ఆర్మీ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ పరోక్షంగా అంగీకరించారు. సింగపూర్‌లో శనివారం జరిగిన షాంగ్రి-లా డైలాగ్ సదస్సులో పాల్గొన్న భారత సాయుధ దళాల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్, బ్లూమ్‌బెర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ తో జరిగిన సైనిక ఘర్షణలో భారత్ యుద్ధ విమానాలు కోల్పోయిందా, ఆరు జెట్లను కూల్చేశామన్న పాక్ వాదనపై మీరేమంటారని యాంకర్ అడగగా.. పాకిస్థాన్ తప్పుడు ప్రచారం చేస్తోందని అంటూనే ఎన్ని విమానాలు కూలాయన్నది కాదు ఎందుకు కూలాయన్నదే ముఖ్యమని జనరల్ చౌహాన్ చెప్పారు. తద్వారా పాక్ తో జరిగిన సైనిక ఘర్షణలో భారత ఫైటర్ జెట్లు కూలిపోయిన విషయం నిజమేనని అంగీకరించినట్లైంది. అయితే, నాలుగు రోజుల పాటు జరిగిన ఘర్షణలో ఏ దశలోనూ అణు యుద్ధం అంచు వరకు వెళ్లలేదని జనరల్ చౌహాన్ స్పష్టం చేశారు. "యుద్ధ విమానం కూలిపోవడం ముఖ్యం కాదు, అవి ఎందుకు కూలిపోయాయన్నదే ముఖ్యం" అని ఫైటర్ జెట్ల నష్టంపై అడిగిన ప్రశ్నకు జనరల్ చౌహాన్ సమాధానమిచ్చారు. పాకిస్థాన్ ఆరు భారత యుద్ధ విమానాలను కూల్చివేసిందన్న వాదన "పూర్తిగా అవాస్తవం" అని ఆయన కొట్టిపారేశారు. అయితే, భారత్ ఎన్ని విమానాలను కోల్పోయిందనే కచ్చితమైన సంఖ్యను ఆయన వెల్లడి ంచలేదు. "ఎన్ని అనేది ముఖ్యం కాదు. అవి ఎందుకు కూలిపోయాయి, ఎలాంటి పొరపాట్లు జరిగాయి అనేదే ముఖ్యం" అని ఆయన పునరుద్ఘాటి ంచారు."మేము చేసిన వ్యూహాత్మక తప్పిదాన్ని అర్థం చేసుకోగలిగాం, దాన్ని సరిదిద్దుకున్నాం, రెండు రోజుల తర్వాత మా విమానాలన్నీ మళ్లీ సుదూర లక్ష్యాలపై దాడులు చేశాయి" అని జనరల్ చౌహాన్ తెలిపారు. మే 7న పాకిస్థాన్‌తో చెలరేగిన ఘర్షణల్లో భారత యుద్ధ విమానాల పరిస్థితిపై ఒక భారత ప్రభుత్వ లేదా సైనిక అధికారి ఇంత స్పష్టంగా మాట్లాడటం ఇదే తొలిసారి.చైనా, ఇతర దేశాల నుంచి పాకిస్థాన్ సేకరించిన ఆయుధాల ప్రభావం గురించి కూడా జనరల్ చౌహాన్ తక్కువ చేసి మాట్లాడారు. అవి "పనిచేయలేదని" అన్నారు. "మేము పాకిస్థాన్ భూభాగంలోకి 300 కిలోమీటర్ల దూరం వెళ్లి, భారీ వాయు రక్షణ ఉన్న వైమానిక స్థావరాలపై కచ్చితత్వంతో దాడులు చేయగలిగాం" అని భారత సైనిక చీఫ్ వివరించారు. ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతోందని, భవిష్యత్తులో పాకిస్థాన్ చర్యలపై ఇది ఆధారపడి ఉంటుందని ఆయన తెలిపారు. "మేము స్పష్టమైన హద్దులు నిర్దేశి ంచాం," అని జనరల్ చౌహాన్ స్పష్టం చేశారు.

## శాసనసభ్యుని చేతుల మీదుగా
# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



బాపట్ల,మే 31 ( రాయల్ జర్నలిజం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బాపట్ల పట్టణంలో ని 24 వ వార్డు ఇమ్మడిశెట్టి వారి పాలెం లో నిర్వహించారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ హాజరై పెన్షన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీ ఆదివారం సెలవు కావడం వలన ఒక రోజు ముందుగా



31 వ తారీకు నే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని నరేంద్ర వర్మ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషదాయకమని, ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని పెన్షన్దారులు తెలియజేస్తున్నారన్నారు. 31వ తేదీ నే పెన్షన్ తీసుకుంటున్న అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఆదేశాలు మేరకు పార్టీ నాయకులు తిరువీధుల శంకర ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని లు కలిసి బాపట్ల మండలంలోని మహాత్మాజీపురం యానాది కాలనీ, కేబి పాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుట్టు బోయిన రమేష్ మరియు అధికారులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధన వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి




బాపట్ల,మే 31 ( రాయల్ జర్నలిజం) యోగ సాధన వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, అందరూ యోగ సాధన చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శనివారం,యోగాంధ్ర క్యాంపెయిన్లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన భారతదేశం గర్వించదగినటువంటి ప్రక్రియ యోగా ప్రక్రియ అని ఆయన అన్నారు. మన పూర్వీకులు, మహర్షులు వేల సంవత్సరాల క్రితం యోగాను అభివృద్ధి చేసి ఒక పాశ్చాత్యాంశంగా ఒక పరంపర కొనసాగే విధంగా ప్రపంచానికి అందించారని, యోగ అనే ప్రక్రియను సంకల్పించుకొని తమ జీవితంలో దైనందిన భాగంగా చేసుకోవాలన్నారు. జీవితకాలం అంతా ఈ యోగాను అనుసరిస్తూ, చేస్తూ వారి జీవితాన్ని ఆరోగ్య పరంగా తీర్చిదిద్దుకోవడానికి పనికివచ్చే సాధన అని, సైన్సు,సాంకేతికత లేని రోజులలో మన పూర్వీకులు వేల సంవత్సరాల క్రితం దీనిని ఎలా అభివృద్ధి చేశారు అనేది మనందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుందని, వారు ఆ రోజుల్లో ఏ విధమైన ఆచార వ్యవహారాలలో ఉన్నారో, ఏ విధమైనటువంటి పరిస్థితులు ఇటువంటి గొప్ప ప్రక్రియను కనిపెట్టడానికి దోహదం చేశాయో ఈ ప్రక్రియ ఒక పరంపరగా మన దేశంలో పౌరులందరికీ సంక్రమించిందన్నారు. మంచి ఆరోగ్యాన్ని,మంచి జీవన సరళిని మెరుగుపరుచుకోవడానికి యోగాను అలవర్చుకోవాలని, యోగా సాధన వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయన అన్నారు. యోగ సాధన వల్ల ఇమ్యూనిటీ శక్తి పెరుగుతుందని, జీవనశైలిలో వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్, ప్రోటోజువా మొదలగు వాటి వలన సంక్రమించే వ్యాధులను ఈ యోగా సాధన వలన కొంతవరకు ఎదుర్కోవచ్చని ఆయన అన్నారు. సూక్ష్మ క్రిముల దారణకు కారణం కానీ క్యాన్సర్, బిపి, షుగర్, గుండె జబ్బులు, కీళ్ల నొప్పులు, వెన్నుపూస సంబంధిత వ్యాధులను యోగా ద్వారా తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు. జిమ్ ల కంటే యోగా వలన మనిషిలో జీవకల, ధైర్యం, మనసుకు ప్రశాంతత లభిస్తుందని, పిల్లలు, పెద్దలు అందరూ యోగ పట్ల ఆకర్షితులను చేయుటకు మనం ఈ కార్యక్రమాన్ని బహిరంగంగా నిర్వహించుకుం టున్నామన్నారు. రాబోవు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరిన్ని చోట్ల నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బహిరంగంగా నిర్వహించుకోవడంలో ప్రజల దృష్టిని యోగా వైపు మరల్చి వారి ఆరోగ్యాన్ని కాపాడే సదుద్దేశంతో నిర్వహిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. భారతదేశాన్ని 2047 నాటికి వికసిత్ భారత్ గా తీర్చిదిద్దాలని భారత ప్రభుత్వం ఆశయం అని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యం అని ఆయన తెలిపారు. స్వర్ణాంధ్ర తో పాటు యోగాంధ్ర ను అనుసంధానించి అభివృద్ధితో పాటు ఆరోగ్యపరంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశం అని ఆయన అన్నారు. రోజు యోగా



చేసుకొనుటకు ఆసక్తి ఉన్న ఎడల కలెక్టర్ కార్యాలయం ఎదురుగల ఈటిసి హాలులో ప్రతిరోజు ఉదయం యోగా గురువు చేత శిక్షణకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రోజు ఒక క్రమ పద్ధతిలో యోగా చేసుకోవడం వల్ల మంచి ఆరోగ్యాన్ని తద్వారా ఆయుష్ ను పెంచుకోవచ్చని ఆయన తెలిపారు.మే 31 తారీకును ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ




ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వలన ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వస్తాయన్నారు. ఆస్తమా, క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు వస్తాయని, అందుకు పొగాకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా ధూమపానం సేవించినా, ఆ వాసనను పీల్చినా ప్రోగ తాగే వారి లెక్కలోకి వస్తారని ఆయన అన్నారు. పాన్,గుట్కా మొదలగు వాటిని సేవించిన కూడా క్యాన్సర్ కు గురవుతారని వారు అన్నారు. పొగాకు ఉత్పత్తులను వాడకుండా వాటికి దూరంగా ఉండాలని, ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు,ప్రజలతో జీవితాన్ని ఎంచుకో పొగాకును కాదు అనే అంశం పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, బాపట్ల రెవెన్యూ డివిల్ అధికారి పి గ్లోరియా, ఇతర అధికారులు, యోగా గురువులు , విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు ముందుగానే పెన్షన్ల పండగ



**ద్వారకాతిరుమల)**

ఒకరోజు ముందుగా పెన్షన్లు పంపిణీ చేయడం అవ్వ తాతలకు ఎంతో ఆనందం కలిగించిందని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ అన్నారు.మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో ఒక రోజు ముందుగా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జి. కొత్తపల్లి క్లస్టర్ ఇన్చార్జి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగంటి రాంబాబు,మండల యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి, మండల నాయకులు రేగంటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కస్సే శ్రీహరి రావు, సిహెచ్ పొతేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బంగారం, పీహెచ్ పోతేపల్లి గ్రామ జనసేన అధ్యక్షులు గాజుల గణేష్, పాతూరి సహృదయ,నాదెళ్ల వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఏలూరి ఉచిత వైద్య సేవ...
# 214 మందికి కళ్లజోళ్లు ఉచిత మందులు పంపిణీ



మార్టూరు,మే 31 ( రాయల్ జర్నలిజం) ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో ప్రతి నెల నిరంతరం పేదల కు ఉచిత కంటి వైద్య శిబిరా లు నిర్వహిస్తున్నారు. ఇటీవల చెరుకూరులో నిర్వహిం చిన ఉచిత కంటి వైద్య శిబిరంలో శస్త్ర చికిత్సలు చేయిం చుకున్న 214 మందికి



శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. నోవా గ్రూప్స్, గ్రీన్స్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అందజేశారు.అలాగే ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పెద్ద కాకాని శంకర్ కంటి ఆసుపత్రికి వైద్యులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణపై అధికారులు ప్రణాళికలు రూపొందించాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



బాపట్ల,మే 31 (రాయల్ జర్నలిజం) విపత్తు నిర్వహణపై అధికారులు ప్రణాళికలు రూపొందించాలి, ఆ దిశగా పని చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.తుపాను హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ శనివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుంచి సమాచారం అందిందన్నారు. పంట కాల్వలు, చప్టాలు, చెక్ డ్యాములు ఎలా ఉన్నాయో పరిశీలించాలన్నారు. కాల్వలు, చెరువు కట్టలు బలహీనంగా ఉన్న వాటిని గుర్తించి బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. అధికంగా వర్షాలు కురిస్తే పట్టణ ప్రాంతాలలోని మురికి కాల్వలోని మురుగు రహదారులపై పొర్లిపారే అవకాశం ఉన్నందున ముందస్తుగా పూడికతీత పనులు చేపట్టాలన్నారు. మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకకుండా ముందుగానే నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తదుపరి ఆర్డీవోలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.తుపాను హెచ్చరిక నేపథ్యంలో గ్రామ స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీలను అధికారులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. బాపట్ల జిల్లాలో ఆరు మండలాలలో 31 గ్రామాలు తీర ప్రాంతంలో ఉన్నాయన్నారు. 83 ఆవాస ప్రాంతాలలో ప్రజలు నివాసం ఉంటున్నారని చెప్పారు. ఆకస్మికంగా 20 ఎంఎం వర్షం కురిస్తే దిగువ ప్రాంతాలలో తీసుకోవాల్సిన సహాయక చర్యలపై ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారిని గుర్తించాలన్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను ముందస్తుగానే నిల్వ చేసుకోవాలని ఆదేశించారు. విపత్తు నిర్వహణపై అధికారుల ప్రణాళికలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై ఆయన పలు



సూచనలు చేశారు.ఈ సమావేశంలో బాపట్ల, చీరాల ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు జేఏసీ నాయకులు అరెస్ట్ పామర్రు స్టేషన్‌కు తరలింపు

**ముమ్మిడివరం)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముమ్మిడివరం నియోజకవర్గ చెయ్యేరు సభకు వస్తున్న సందర్భంగా మాల మహానాడు జేఏసీ నాయకుల్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు. అమలాపురం రూరల్ సిఐ, క్రైమ్ సీఐ ల ఆధ్వర్యంలో శనివారం ఉదయం బందరుపాలెం సమీపంలో కత్రివానిరేవు జేఏసీ నాయకుడు కాశి జగపతిరావు ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఎదురులంక గ్రామానికి చెందిన దుక్కుపాటి సత్యనారాయణ, ముమ్మిడివరం కు చెందిన మెండి కృష్ణ బాబు, ఉచ్చుల సాల్మన్ రాజ్ లను పోలీసులు పామర్రు స్టేషన్ కు తరలించారు. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో మాలలకు



అన్యాయం జరిగిందని నిరసన చేయడానికి మాల మహానాడు జేఏసీ నాయకులు పిలుపునివ్వడం జరిగింది. జేఏసీ నాయకులతో పాటు వైసిపి జిల్లా నాయకురాలు కాశీ ముని కుమారి ని ముమ్మిడివరం బాలయోగి ఆశ్రమం వద్ద హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. అలాగే కాట్రేనికోన మండలంకు చెందిన వడ్డీ శ్యాంప్రసాద్, గల్లా రాజేందర్ లను హౌస్ అరెస్టులు చేశారు.మాలలకు జరిగిన అన్యాయాన్ని రాజ్యాంగబద్ధంగా నిరసన తెలియజేయడానికి, ఎస్సీ వర్గీకరణ పై పునర్ సమీక్ష జరపాలని మాల మహానాడు జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అయితే అంబేద్కర్ కోనసీమ జిల్లా లో అధిక సంఖ్యలో మాలలు ఉన్న కారణంగా పోలీసులు తమను గత రెండు రోజుల నుండి షాడో టీంల ద్వారా కదలికలు గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని మాల మహానాడు జేఏసీ నాయకులు మీడియాకు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



బాపట్ల,మే 31( రాయల్ జర్నలిజం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బాపట్ల పురపాలక సంఘం లోని 9వవార్డు చిల్లర గొల్లపాలెం నందు శనివారం జరిగింది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి బాపట్ల జిల్లా కలెక్టర్ .జె. వెంకట మురళి స్వయంగా హాజరై లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి. గ్లోరియా, డి.ఆర్.డి.ఏ.ప్రాజెక్టు అధికారి .శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ .జి. రఘునాథ రెడ్డి, బాపట్ల తహసిల్దారు షేక్. సలీమా మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కడపలో పదికి పది అనేది చంద్రబాబు పగటి కల

**జమ్మలమడక నాగమణి**



కాకినాడ.( రాయల్ జర్నలిజం)మే 31: ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలుపరచడంలో విఫలమైన చంద్రబాబు కడపలో పదికి పది సీట్లు సాధిస్తామని పగటి కలలు కంటున్నారని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు.కడప జగన్ అడ్డా అని తెలిసికూడా ఆడంబరం కోసం కడపలో మహానాడు నిర్వహించి అది విజయవంతం కాకపోయే సరికి చంద్రబాబు ఏమి మాట్లాడుతున్నారో అర్థం కాక గొప్పలు చెప్పుకుంటున్నారని ఆమె అన్నారు. ఏడాదికాలంగా ప్రకటించిన సూపర్ సిక్స్ ఎప్పుడు అమలు చేస్తారా అనే ప్రజలు ఎదురు చూస్తుంటే అవి అమలు పరచలేదు సరిగదా కొత్త మోసాలతో వింత పోకడలతో, మోసపు మాటలతో ప్రజలను మభ్యపట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏం చేశారని చంద్రబాబు ప్రభుత్వానికి పదికి పది ప్రజలు ఇస్తారని 1,61 వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి మంత్రులు ఎమ్మెల్యేలు జేబులు నింపుకున్నందుకా? మూడేళ్ల బాలికపై అత్యాచారం జరిగితే కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించకపోగా సంఘీభావం కూడా తెలియజేయని మహిళా మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్న ప్రభుత్వం గురించా అని ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో ప్రజలు ఉపాధి లేక కుటుంబ పోషణ భారమైన సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతగా బాగుండకపోయినా ప్రజలకు మంచి చేయాలని సదుద్దేశంతో గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను రాజీ లేకుండా అమలుచేసి ప్రజలను ఆదుకున్నారని గత ఏడాది కాలంగా కనీసం వాగ్దానం చేసిన ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉందని ఆమె ఎద్దేవా చేశారు. పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అయితే పేద ప్రజలను ఆరు మోసపూరిత పథకాలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వెన్నుపోటు పొడిచిన నాయకుడు చంద్రబాబు అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కడపలో పదికి పది సాధించేది జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వమే అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కడపలో జరిగింది 'మహానాడు' కాదని 'మహాఫ్రాడు'అని విమర్శించారు. ప్రభుత్వం చేసిన అరాచకాలను ప్రశ్నించిన వైసీపీ కార్యకర్తల పైన నాయకుల పైన కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఇలా ఎంతమందిని అన్యాయంగా అరెస్టు చేస్తారని కోర్టులు కూడా దీనిని సుమోటోగా తీసుకుని ప్రభుత్వంపైన పోలీలపైన అధికారులపైనా చర్యలు తీసుకునే రోజు త్వరలోనే వస్తుందని ఆమె అన్నారు.

# లబ్ధిదారులు కు పెన్షన్లు అందచేసిన ఎమ్మెల్యే సత్య ప్రభ



ప్రత్తిపాడు ( రాయల్ జర్నలిజం))మే 31: ఎన్టీఆర్ భరోసా పేరిట రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా పాల్గొన్నారు.జూన్ 1 ఆదివారం కావడం తో ఒకరోజు ముందుగానే రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు అందించాలి అని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నారు.. అందులో భాగంగా ఎమ్మెల్యే సత్య ప్రభ ఈరోజు ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి, ఉత్తర కంచి గ్రామాలలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు..ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. అధికారులు పెన్షన్ ఇంటికి తెచ్చి ఇస్తున్నారా అని లబ్ధిదారులను ఎమ్మెల్యే అడగడంతో, ఇస్తున్నారు అని లబ్ధిదారులు తెలిపారు.. కార్యక్రమంలో ఎన్డిఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో పుస్తక సమీక్ష చేయడం పై శిక్షణ



కాకినాడ( రాయల్ జర్నలిజం)మే 31: వేసవి శిక్షణా తరగతులలో భాగంగా శనివారం నాడు కాకినాడ వివేకానంద పార్కులోని గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో పుస్తక సమీక్ష చేయడంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి గునుపూడి సావిత్రి ప్రసాద్ వాల్మీకి రామాయణం( నిర్వచన కావ్యం) పై పుస్తక సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవి శిక్షణా తరగతులులో హాజరైన పాఠశాల విద్యార్థులకు జూన్ 6 శుక్రవారం జరిగే ముగింపు కార్యక్రమంలో సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజ స్థాపన కు ప్రతీ ఒక్కరూ శ్రద్ధ చూపాలి : డా అడ్డాల




కాకినాడ ( రాయల్ జర్నలిజం):స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల లోకాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే తీవ్రమైన పరిణామాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట బుద్ధ మాట్లాడుతూ"పొగాకు వినియోగం మరియు దాని ఉత్పత్తికి సంబంధించిన ప్రమాదాలు, కుటుంబం, సమాజం మరియు పర్యావరణంపై చెడు ప్రభావం చూపుతుందని,పొగాకు వినియోగం వలనఊపిరితిత్తులు, స్వరపేటిక ,నోరు, అన్నవాహిక, గొంతు, మూత్రాశయం, మూత్రపిండాలు, కాలేయం, కడుపు, క్లోమం, పెద్దప్రేగు మరియు గర్భాశయం వంటి అనేక రకాల క్యాన్సర్లకు, అలాగే తీవ్రమైన మైలోయిడ్ లుకేమియాకు కారణమవుతుంది అని, పొగాకు వినియోగం కారణంగా ప్రతి సంవత్సరం 1 కోటి మందికి పైగా మరణిస్తున్నారని అన్నారు.పొగాకు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా పర్యావరణాన్ని కూడా అనేక విధాలుగా చెడుగా ప్రభావితం చేస్తుందని అందోళన వ్యక్తం చేసారు.కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"ఈ సంవత్సరం, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం యొక్క థీమ్ " అన్‌మాస్క్ ది అప్పీల్: పొగాకు మరియు నికోటిన్ ఉత్పత్తులపై పరిశ్రమ వ్యూహాలను బహిర్గతం చేయడం ". ఈ థీమ్ పొగాకు మరియు నికోటిన్ పరిశ్రమలు తమ అసురక్షిత ఉత్పత్తులను ఆకర్షణీయంగా మార్చడానికి ఉపయోగించే తప్పుదారి పట్టించే పద్ధతులను బహిర్గతం చేయడం– ముఖ్యంగా యువత ని తప్పుదోవ పట్టిస్తున్నదని అన్నారు.ఎంతో మంది ప్రజల ఆరాధ్యుల గా చూసుకునే సినిమా హీరోలు మరియుక్రీడాకారులు, పొగాకు ,గుట్కా మరియు మద్యం యొక్క ప్రకటనలను చేయడం మానుకోవాలని అన్నారు విమల్, పాన్ బహార్, రాజ్ నివాస్, బాబా, శిఖర్ వంటి పాన్ మసాలా బ్రాండ్ల ప్రకటనలను సినిమా హీరోలు మరియు క్రీడాకారులు , ఈ బ్రాండ్లలో విక్రయించబడే యాలకుల ప్రకటనలలో కనిపించారు, తద్వారా మార్కెట్లో గుట్కా ఉత్పత్తిని గుట్కాగా అమ్ముతారు కాబట్టి పరోక్షంగా గుట్కాను ప్రోత్సహిస్తున్నారనిదేశంలో పొగాకు మరియు మద్యం ప్రకటనలు నిషేధించబడినందున, బ్రాండ్లు అటువంటి ప్రత్యామ్నాయ ప్రకటనలను ఆశ్రయిస్తాయని తెలిపారు.పొగాకు రహిత సమాజ స్థాపన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి, డా లిఖిత ,భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి చంద్రబాబు పెద్దపీట: కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"



కాకినాడ రూరల్:( రాయల్ జర్నలిజం)మే 31: ప్రతి అవ్వా తాతకు ఇంటి దగ్గరకే రూ.4 వేల పెన్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు పంపించి పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి అన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకునిమాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, కో ఆర్డినేటర్,టీడీపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి నియోజక వర్గంలోని వలసపాకల,వాకలపూడి, గైగోలుపాడు, పి.వెంకటాపురం, రమణయ్య పేట తదితర గ్రామాల్లో టిడిపి శ్రేణులతో కలిసి పింఛనుదారులకు పింఛను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజంలోని అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల కష్టాలను, వృద్ధులు, బలహీనులు, వితంతువులు, వైకల్యం ఉన్నవారి కష్టాలను తీర్చడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఒక ప్రధాన సంక్షేమం గా ఎన్టీఆర్ భరోసా పింఛను కార్యక్రమం నిలిచిందన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు, ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛను ప్రతినెల లబ్ధిదారులకు అందిస్తున్నారని, జూన్ 1ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం దన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తోన్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలో 'స్పౌజ్ కేటగిరీ పింఛన్లు' పేరిట పింఛను పొందుతున్న వ్యక్తి చనిపోతే అతని భార్యకు స్పౌజ్ కేటగిరీ కింద మరుసటి నెల నుంచే పింఛన్ కూటమి ప్రభుత్వం ఇస్తుందని,వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత, ఒంటరి మహిళ, సంప్రదాయ చెప్పులు కుట్టేవారు, ట్రాన్స్ జెండర్స్,డప్పు కళాకారులకు,కళాకారులకు గతంలో 3వేలు ఇచ్చేవారన్నారు.దానికి అదనంగా వెయ్యి పెంచి 4వేల రూపాయలు అందిస్తున్నామని ,దివ్యాంగులకు, కుష్టు వ్యాధిగ్రస్తులు కు గతంలో 3వేలు ఇచ్చే వారని దానిని 6వేల కు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాతపూడి రామకృష్ణ,ఏడుకొండలు, చల్మజి, సూరిబాబు,వీరబాబు, పాలిక సతీష్,సీతారామయ్య, బుంగా సింహాద్రి, పంపన కన్నా రావు, మహేష్,బొజ్జా సాంబ శివరావు,శివ,సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్తను పరామర్శించిన పిల్లి, సీతంరాజు



కాకినాడ రూరల్:( రాయల్ జర్నలిజం)మే 31:అనారోగ్యంతో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న పెనుగుదురు తెలుగుదేశం పార్టీ కార్యకర్త యలమంచిలి సుకుమార్ ను కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, విశాఖ సౌత్ ఇంచార్జి, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ పరామర్శించారు. రెండు రోజుల క్రితం లివర్ సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గురైన సుకుమార్ ను వారి కుటుంబ సభ్యులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్చగా వైద్యులు మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం లోని కింగ్ జార్జ్ ఆసుపత్రి కి తరలించాలని సూచించగా కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి దంపతులు విశాఖ సౌత్ ఇంచార్జి, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ను సంప్రదించి ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.శనివారం పిల్లి సత్యనారాయణ మూర్తి,సీతంరాజు సుధాకర్ విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సుకుమార్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు.సుకుమార్ కు మరింత మెరుగైన చికిత్స అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు బుంగా సింహాద్రి, మహేష్, కన్నారావు, శివ, సాంబశివ

# యోగా సాధన అలవాటుగా మారాలి

**యోగా సాధన తో వివిధ రకాల సమస్యలకు పరిష్కారం.: జేసి. చిన్న రాముడు**



రాజమహేంద్రవరం( రాయల్ జర్నలిజం)మే 31: యోగా అభ్యాసం ఒక అలవాటుగా మార్చు కోవాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్, యోగాంధ్ర నోడల్ అధికారి ఎస్. చిన్న రాముడు పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ హెూమియోవైద్య కళాశాల ఆవరణలో శనివారం 6వ రోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమం ద్వారా యోగా సాధన పై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. అందులో భాగంగానే సమాజంలోని వివిధ వర్గాలను భాగస్వామ్యం చేస్తూ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ రూపొందించడం జరిగిందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో యోగ సాధన లో భాగంగా గోదారి గట్టు ఒడ్డున ఉన్న సరస్వతి ఘాటు వద్ద ఆదివారం ఉదయం యోగ సాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. యోగా పై ప్రజల్లో చైతన్యం కలిగించే దిశగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి లక్ష్యాలను సాధించే దిశగా రాజమహేంద్రవరం నగర ప్రజలు, స్త్రీలు, విద్యార్థులు, వికలాంగులు, వృద్ధులు అందరూ కలిసి యోగ సాధన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన పేర్కొన్నారు.ఆదివారం జూన్ 1 వ తేదీ పర్యాటక ప్రాంతంలో యోగా సాధన ఎంతో పవిత్రమైన గోదావరి నది ఒడ్డున ఉన్న సరస్వతి ఘాట్ తో పాటు గౌతమి ఘాట్ వద్దా 7వ రోజు యోగ సాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జేసి. చిన్న రాముడు తెలిపారు. పర్యాటక ప్రదేశాల యొక్క విశిష్టతలు చాటు కోవడానికి ఇదో మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో టి. సీతా రామ మూర్తి , జిల్లా ఆయుర్వేద వైద్యులు /జిల్లా ఆయుష్ అధికారి డా కె. రమేష్ ,యోగాంధ్ర జిల్లా సమన్వకర్త పి. కాజియా, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, సుమారు 250 పై ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు , నగర ప్రజలు పాల్గొన్నారు.

# ఐపీఎల్ మ్యాచ్ల వీక్షణకు ప్రత్యేక స్క్రీన్లతో ఏర్పాట్లు




కాకినాడ,( రాయల్ జర్నలిజం): ఐపీఎల్ మ్యాచ్ల కోసం క్రికెట్ ప్రేక్షకులకు ప్రత్యేక స్క్రీన్లతో ఏర్పాట్లను చేసినట్లు బీసీసీఐ ఆపరేషన్ మేనేజర్ ఆల్విన్ గైక్వాడ్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణ మూర్తిలు తెలిపారు. శనివారం ఈ మ్యాచ్లకు సంబంధించి స్క్రీన్పై వీక్షించే ప్రేక్షకుల నిమిత్తం కాకినాడలోని కాస్మోపాలిటన్ క్లబ్లో వారు విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి వెల్లడించారు. ఈ సందర్భంగా గైక్వాడ్, లక్ష్మణమూర్తిలు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ఐపీఎల్ క్వాలిఫై, ఫైనల్ మ్యాచ్ల వీక్షణ కోసం కాకినాడలోని ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్లో పెద్ద స్క్రీన్లతో ఏర్పాటు చేశామన్నారు. జూన్ 1వ తేదీన పంజాబ్, ముంబై జట్ల జరిగే క్వాలిఫై మ్యాచ్తో పాటు మూడో తేదీన జరిగే ఫైనల్ కోసం ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఐపీఎల్ మ్యాచ్లు ఎంతో ప్రాచుర్యం పొందాయని అందులో భాగంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కృషితో ఈ స్టేడియంలో ప్రచార వేడుకలను స్క్రీన్లపై ఏర్పాటు చేశామన్నారు. ఎంపీ సానా క్రీడాభివృద్ధి చేస్తున్నారని కాకినాడలో స్టేడియం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని అలాగే ప్రతిభగల యువతకు నైపుణ్యాభివృద్ధికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారని లక్షణ మూర్తి తెలిపారు. జూన్ 1, 3వ తేదీన జరిగే మ్యాచులు సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభమవుతాయని గైక్వాడ్, లక్ష్మణ మూర్తిలు తెలిపారు. అనంతరం జెర్సీని వారు ప్రారంభించారు.

# ఆ పురాతన ఇత్తడి చెంబు ధర అక్షరాలా రూ. 25 లక్షలట.. రూ.5లక్షలు అడ్వాన్స్, చివర్లో ట్విస్ట్



అమరావతి : శ్రీకాకుళం జిల్లాలో ఇత్తడి చెంబు పేరుతో మోసం చేసే రైస్ పుల్లింగ్ గ్యాంగ్ ఆట కట్టించారు పోలీసులు. 25 లక్షలకు ఇత్తడి చెంబును అమ్మేందుకు ప్రయత్నించగా అసలు విషయం బయటపడింది. ఇది అక్షయ పాత్ర అని, ఇంట్లో ఉంచుకుంటే కోట్లు వస్తాయని నమ్మించి మోసం చేయబోయారు. డబ్బులు చేతులు మారే సమయంలో పోలీసులు ఎంట్రీ ఇచ్చి మొత్తం గ్యాంగ్ ను అరెస్ట్ చేశారు. ఈ ముఠాలో చాలా మంది సభ్యులు ఉన్నారు.ఇత్తడి చెంబు ధర అక్షరాలా రూ. 25 లక్షలట.. నిజమే అనుకుని వ్యవహారం కొనుగోలు చేసే వరకు వెళ్లింది. డబ్బులు ఇచ్చే సమయానికి ఊహించని ట్విస్ట్ ఎదురైంది. పోలీసుల ఎంట్రీతో కథ మొత్తం అడ్డం తిరిగింది.. అలా శ్రీకాకుళం జిల్లాలో ఈ రైస్ పుల్లింగ్ గ్యాంగ్ ఆటకట్టించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం కొచ్చెర్లకు చెందిన పి భద్రయ్య, విశాఖపట్నంలోని మధురవాడకు చెందిన పి రవి శంకర్ కలిసి.. వారు ఒక ఇత్తడి చెంబును తయారు చేశారు. అందులో అయస్కాంతం పెట్టి.. ఇనుప రజనుతో బియ్యాన్ని తయారు చేశారు. ఆ చెంబు అక్షయ పాత్రని.. రైస్ పుల్లింగ్ అవుతుందని నమ్మించాలని ప్లాన్ చేశారు.ఇది చాలా పురాతన పాత్ర కాబట్టి ఇంట్లో ఉంచుకుంటే కోట్లు వస్తాయంటూ విశాఖపట్నం మధురవాడకు చెంది రుద్రరాజు రంగరాజుకు చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, కరోనా కారణంగా వ్యాపారంలో ఆర్థికంగా నష్టపోయి, సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గతంలో అనుభమున్న రవి శంకర్ మధ్యవర్తిత్వం ద్వారా వీరిని కలిశారు. రంగరాజు కూడా ఈ రైస్ పుల్లింగ్ నిజమని నమ్మారు.. ఆయన్ను సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస రోడ్డులో ఉన్న గెస్ట్‌హౌస్ దగ్గరకు రప్పించారు. ఆ అక్షయపాత్రను రూ. 25 లక్షలకు అమ్మేందుకు సిద్ధమయ్యారు. ముందుగా రూ. 5 లక్షలు తీసుకొచ్చి ఇస్తుండగా పోలీసులు ఎంట్రీ ఇచ్చారు.. ఈ గ్యాంగ్‌ను అరెస్ట్ చేశారు. పోలీసులు వారిని ప్రశ్నించగా.. ఈ ముఠాలో మరో ఏడుగురు ఉన్నారని తేలింది.శ్రీకాకుం జిల్లాకు చెందిన కిల్లాం వాసి రఘునాథరావు, రాజు, భాస్కరరావుతో పాటు విశాఖ, తిరుపతి, హైదరాబాద్, కాకినాడ జిల్లాలకు చెందినవారిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఇత్తడి చెంబు, కారు, ఆరు మొబైల్స్‌తో పాటుగా రూ. 5 లక్షల డబ్బుల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్యాంగ్‌పై 2016లో కొత్తూరు పోలీసు స్టేషన్ పరిధిలో కేసు నమోదైందని పోలీసులు తెలిపారు. ఇటీవల మరో రైస్ పుల్లింగ్ గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇలాంటి ముఠాల మాయమాటలు నమ్మొద్దంటున్నారు పోలీసులు.

# ఏపీలోని ఆ జిల్లాల్లో బంగారం సహా విలువైన గనులు.. ఏజెన్సీలకు ప్రభుత్వం ఆహ్వానం, మంత్రి కీలక వ్యాఖ్యలు




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజ సంపద వెలికితీతకు ప్రభుత్వం నడుం బిగించింది. ప్రైవేట్ ఏజెన్సీలకు ఆహ్వానం పలుకుతూ మంత్రి కొల్లు రవీంద్ర కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో సున్నపురాయి, మాంగనీస్, బంగారం వంటి విలువైన ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఖనిజ నిల్వల అన్వేషణ, వెలికితీతపై ప్రత్యేక దృష్టి సారించామని, మైనింగ్ ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజాల అన్వేషణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఖనిజాన్వేషణకు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో సున్నపురాయి, మాంగనీస్, బంగారం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని ఉపయోగించుకుంటే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయంటున్నారు. విజయవాడలో కేంద్ర గనుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన సదస్సులో ఖనిజాన్వేషణ, వెలికి తీయడం, వేలం సహా పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఖనిజ నిల్వల వెలికితీతపై చర్చ జరిగింది. మైనింగ్ ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం సహకరిస్తుందని.. రాష్ట్రంలో ఖనిజాల అన్వేషణకు నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఖనిజాలను వాటిని ఉపయోగించుకుంటే పరిశ్రమల ముఖచిత్రం మారుతుందని వ్యాఖ్యానించారు.కేంద్ర గనుల శాఖ నిర్దేశించిన స్టేట్ మైనింగ్ రెడీనెస్ ఇండెక్స్‌లో ఏపీ మూడింట్లో 'ఏ' కేటగిరీలో నిలిచిందన్నారు మంత్రి కొల్లు రవీంద్ర. మైనింగ్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు వస్తాయని.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఏపీలో ఖనిజాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై జీఎస్ఐ, ఐబీఎం, ఎంఈసీఎల్‌తో కలిసి సమావేశం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సదస్సులో గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎంఈసీఎల్ డైరెక్టర్ పంకజ్ పాండే, జీఎస్ఐ డైరెక్టర్ సత్యనారాయణ మహాపాత్రో, ఐబీఎం కంప్ట్రోలర్ ఆఫ్ మైన్స్ శైలేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు.త్వరలో ఎగువ సీలేరులో 1,350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు సీఎస్ విజయానంద్ తెలిపారు. ఏపీ జెన్‌కో ప్రాజెక్టులపై ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. అటవీ భూముల అనుమతుల కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కమలపాడు, యాగంటి, రాజుపాలెం, అరవేటిపల్లి, గడికోత, దిన్నేపల్లి ప్రాంతాల్లో పీఎస్‌పీ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి 14 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు తగ్గట్టుగా వనరులను అభివృద్ధి చేయాలన్నారు. జెన్‌కో చేపట్టిన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. 2027 జనవరి నాటికి పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పూర్తవుతుందని జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు తెలిపారు.

# ఏపీలో మరో కొత్త రైల్వే లైన్.. ఈ రూట్‌లోనే, భూ సేకరణకు ఆదేశాలు.. ఆ జిల్లాకు మహర్దశ



అమరావతి : కర్నూలు జిల్లాలో రైల్వే లైన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దూపాడు–బేతంచెర్ల రైల్వే లైన్ కోసం భూసేకరణకు కలెక్టర్ ఆదేశించారు. ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతానికి నీటి సరఫరా పనులు త్వరలో పూర్తికానున్నాయి. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కర్నూలు నుండి మంత్రాలయానికి కొత్త రైలు మార్గం వేయాలనే ప్రతిపాదన కూడా ఉంది. ఈ ప్రాజెక్టులన్నీ జిల్లాలో ప్రయాణాన్ని సులభతరం చేస్తాయి.ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త రైల్వే లైన్‌కు అడుగులుపడుతున్నాయి. కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా దూపాడు–బేతంచెర్ల రైల్వే లైన్ కోసం భూమిని సేకరించాలని ఆదేశించారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ నీటి సరఫరా పనులు జూలైలోగా పూర్తి చేయాలన్నారు. రూ. 1.61 కోట్ల విలువైన 24 క్లెయిమ్‌లకు పరిశ్రమలకు ప్రోత్సాహకంగా ఆమోదం తెలిపారు. కలెక్టరేట్‌లో జరిగిన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఏపీఐఐసీ జెడ్‌ఎంను కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశించారు. ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతానికి నీటి సరఫరా పైపులైన్ పనులు జులై నాటికి పూర్తి చేయాలని.. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ మేరకు పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 24 క్లెయిమ్‌లకు రూ. 1.61 కోట్లకు ఆమోదాన్ని తెలిపారు. ఈ మేరకు ప్రోత్సాహకాలకు సంబంధించి..పెట్టుబడి రాయితీ కింద 17 క్లెయిమ్స్‌కు రూ. 1,57,50,166 మంజూరు చేశారు. వడ్డీ రాయితీ కింద ఒక క్లెయిమ్‌కు రూ. 13,813, విద్యుత్ ఖర్చుల రీయింబర్స్‌మెంట్ కింద రూ. 36,663, సేల్స్ ట్యాక్స్ రీయింబర్స్‌మెంట్ కింద 5 క్లెయిమ్స్‌కు రూ. 3,35,265 ఆమోదించినట్లు తెలిపారు. ఈ ప్రోత్సాహకాలను జనరల్ కేటగిరీకి 7, ఎస్సీలకు 15, ఎస్టీలకు 2 చొప్పున మొత్తం 24 మందికి లబ్ధి చేకూరింది. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఎంఎస్‌ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తామని..పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి 2135 దరఖాస్తులను ప్రభుత్వానికి పంపినట్లు కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. దూపాడు నుంచి ఓర్వకల్లు మీదుగా బేతంచెర్ల వరకు కొత్త రైల్వే మార్గానికి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ ప్రాజెక్టులన్నీ జిల్లాలో రైలు ప్రయాణాన్ని సులభతరం చేయడానికి ఉపయోగంగా ఉంటాయంటున్నారు.కర్నూలు నుంచి మంత్రాలయానికి కొత్త రైలు మార్గం వేయాలని ప్రతిపాదన ఉంది. దీని గురించి గతంలో సర్వే కూడా చేశారు. ఈ మార్గం ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. కర్నూలు నుంచి నంద్యాలకు ప్రతిరోజు వేలాది మంది వెళతారు. ప్రస్తుతం రైలులో వెళ్లాలంటే కర్నూలు నుంచి దూపాడు, వెల్దుర్తి, డోన్, బేతంచెర్ల, పాణ్యం మీదుగా వెళ్లాలి. అలా వెళ్లాలంటే 130 కిలోమీటర్లు దాదాపు మూడున్నర గంటల సమయం పడుతుంది. అదే బస్సులో అయితే కనుక 83 కి.మీ.. ఈ క్రమంలో ఎక్కువమంది బస్సుల్లో వెళ్లడానికి ఇష్టపడుతున్నారు. ఒకవేళ కర్నూలు నుంచి మంత్రాలయం రైలులో కనుక వెళ్లాలంటే గద్వాల వెళ్లి అక్కడి నుంచి రాయచూర్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. అందుకే కర్నూలు నుంచి మంత్రాలయం వరకు కొత్త రైలు మార్గం తెరపైకి వచ్చింది. కొత్త రైలు మార్గం వస్తే వారందరికీ తక్కువ ఖర్చుతో ప్రయాణం చేసే అవకాశం ఉంటుంద అంటున్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ సరికొత్త సర్వీస్.. ఇకపై కేవలం రెండు, మూడు గంటల్లోనే




అమరావతి : ఏపీఎస్ఆర్టీసీ కార్గో సేవల్లో సరికొత్త మార్పులు రానున్నాయి. ఇకపై 5 కిలోల లోపు పార్సిళ్లను గంటల వ్యవధిలోనే చేరవేసేందుకు ఆర్టీసీ సిద్ధమవుతోంది. బస్సు వెళ్లే మార్గంలో ఎక్కడైనా పార్సిల్ బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. కండక్టర్ టిమ్ మెషిన్‌లో నమోదు చేసి రసీదు ఇస్తారు. పార్సిల్ ఎప్పుడు చేరుతుందో మెసేజ్ ద్వారా తెలుసుకోవచ్చు. డెలివరీ సమయంలో ఓటీపీ, సంతకం తీసుకుంటారు. త్వరలోనే ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి.ఏపీఎస్ఆర్టీసీ కార్గోకు సంబంధించి కొత్త మార్పులు తీసుకొస్తోంది. గంటల వ్యవధిలోనే పార్సిల్ చేర్చేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఒక డిపోలో ఎవరైనా పార్సిల్ బుక్ చేస్తే, అది చేరడానికి కనీసం 12 నుంచి 24 గంటల వరకు సమయం పడుతోంది. కొన్నిసార్లు రెండు రోజులు సమయం కూడా తీసుకుంటోంది. ఈ సమస్యను అధిగమించడానికి ఆర్టీసీ సరికొత్త నిర్ణయం తీసుకుంది.. ఇ%యి%పై 5 కిలోల కంటే తక్కువ బరువున్న పార్సిళ్లను గంటల్లోనే చేరవేసేందుకు ఆర్టీసీ ప్రణాళికల్ని సిద్ధం చేసింది. ఈ సరికొత్త విధానం ప్రకారం.. బస్సు వెళ్లే దారిలో ఎక్కడైనా పార్సిల్ బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది.ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో కండక్టర్ పార్సిల్‌ను తీసుకుని టిమ్ మెషిన్‌లో ఎంటర్ చేస్తారు. వెంటనే రసీదు వస్తుంది.. దానిని బుక్ చేసిన వ్యక్తికి ఇస్తారు. పార్సిల్ పంపిన, తీసుకునే వ్యక్తి మొబైల్ నంబర్లను కూడా నమోదు చేస్తారు. అలాగే పార్సిల్ తీసుకునే వ్యక్తికి ఓటీపీ వస్తుంది.. ఆ ఓటీపీని చెబితేనే పార్సిల్ చేతికి అందిస్తారు. పార్సిల్ బుక్ చేసినప్పుడే.. అది ఎంత సమయంలో చేరాల్సిన చోటుకు చేరుతుందో కూడా మెసేజ్ వస్తుంది. ఒకవేళ ఆ సమయంలో సదరు వ్యక్తి తీసుకోలేకపోతే.. పార్సిల్‌ను దగ్గరలోని ఆర్టీసీ కార్గో సెంటర్‌కు పంపిస్తారు. ఒకవేళ అక్కడ కూడా తీసుకోకపోతే ఆ బస్సు ఏ డిపోకు చెందిందో అక్కడికి చేరవేస్తారు. కార్గో ద్వారా ఈ సేవలు అందించినందుకు కండక్టర్, డ్రైవర్‌కు ఆర్టీసీ ఒక్కో పార్సిల్‌కు రూ. 15 చెల్లిస్తుంది. అలాగే బుక్ చేసిన వారి నుంచి పార్సిల్ బరువు, దూరాన్ని బట్టి డబ్బులు వసూలు చేస్తారు.5 కిలోలలోపు బరువున్న కాగితాలు, ఉత్తరాలు, కవర్లు, అత్యవసర మందులు, చిన్న వస్తువులు వంటి వాటిని త్వరగా చేరవేయడానికి ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతానికి పల్లె వెలుగుతో పాటుగా ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సుల్లో ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొస్తారు. ఈ పార్శిల్స్‌ను అన్ని స్టేజీలలో బుక్ చేసుకోవచ్చు. ఈ బుకింగ్ విధానాన్ని ఉదహరణగా చూస్తే.. ఎవరైనా గుంటూరు నుంచి వినుకొండకు వెళ్లే బస్సులో.. ఆ రూట్‌లోని ఏ గ్రామంలోనైనా పార్సిల్ బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది. అంతేకాదు గుంటూరు నుంచి మాచర్లకు కేవలం 3 గంటల్లోనే పార్సిల్ పంపవచ్చు అంటున్నారు. అలాగే డెలివరీ తీసుకునే వ్యక్తి సంతకం తీసుకుంటారు.. అలాంటప్పుడు పార్సిల్ పోయే అవకాశం ఉండదు అంటున్నారు. మరో వారంలో ఈ సేవల్ని అందుబాటులోకి తీసుకొస్తామంటున్నారు అధికారులు. ఇకపై ప్రజలు 5 కిలోల వరకు త్వరగా తమ పార్సిళ్లను పంపుకోవచ్చు అంటున్నారు.

# ఏపీ ప్రజలకు ప్రభుత్వం బంపరాఫర్.. ఆ ప్లాట్లు వేలంలో దక్కించుకునే మంచి ఛాన్స్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లలో ప్లాట్ల కేటాయింపునకు కొత్త రూల్స్ తీసుకురానుంది. గతంలో వైఎస్సార్ హయాంలో మొదలైన ఈ టౌన్‌షిప్‌లను ఇప్పుడు ఎన్టీఆర్ పేరుతో మారుస్తున్నారు. ప్లాట్ల వేలం వేయడానికి ప్రభుత్వం రెడీ అవుతోంది. ఎవరికి ఈ ప్లాట్లు దక్కుతాయో చూడాలి. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయి. ఈ మార్పులు సామాన్యులకు ఏ మేరకు ఉపయోగపడతాయో చూడాలి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ ఎంఐజీ స్మార్ట్ టౌన్‌షిప్‌లలో ప్లాట్ల కేటాయింపునకు సంబంధించి కొత్త మార్గదర్శకాలు జారీ చేయనుంది. ఈ ఆర్థిక స్థోమత ఉన్న ఎవరైనా వేలంలో పాల్గొనవచ్చు.. గత ప్రభుత్వం ప్రారంభించిన వైఎస్సార్ ఎంఐజీ టౌన్‌షిప్‌లను కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లుగా మార్చింది. ఈ మేరకు ప్లాట్ల కేటాయింపులో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఈ నిర్ణయం తీసుకుంది.. ఈమేరకు త్వరలో కొత్త మార్గదర్శకాలు విడుదల చేయనుంది ప్రభుత్వం.గత ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల కోసం 36 వైఎస్సార్ ఎంఐజీ స్మార్ట్ టౌన్‌షిప్‌లను ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల ఈ ప్రాజెక్టులు ఆగిపోయాయి. అయితే కొన్ని టౌన్‌షిప్‌లలో లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయించారు.. కానీ వాటి రిజిస్ట్రేషన్లు మాత్రం జరగలేదు. దీంతో ప్లాట్లు అలాగే ఉండిపోయాయి. ఈ టౌన్‌షిప్‌లలో ప్లాట్లను వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీటికి ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లుగా పేరు మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే సీనియర్ అధికారులతో కమిటీ కూడా ఏర్పాటు చేసి.. వారి సూచనల ప్రకారంకొత్త మార్గదర్శకాలు రూపొందిస్తున్నారన్నారు.అయితే లాటరీ ద్వారా ఏ ప్లాట్ వస్తుందో తెలియదు.. ఒకవేళ లాటరీలో వచ్చిన తర్వాత వాస్తు ప్రకారం ప్లాట్ లేదని చాలామంది తీసుకోవడానికి ఇష్టపడరనే వాదన వినిపిస్తోంది. అందుకే గతంలో కొనుగోలు చేసిన వాటికి కూడా వాయిదాల చెల్లింపులు ఆగాయంటున్నారు. ఈ క్రమంలో ప్లాట్ల నంబర్ల వారీగా వేలం నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచనగా చెబుతున్నారు. ఇలా చేస్తే ప్రజలు ముందుగా ప్లాట్లను చూసి తమకు నచ్చిన వాటిని వేలంలో కొనుగోలు చేసే అవకాశం ఉంది అంటున్నారు. గతంలో వార్షికాదాయం రూ. 18 లక్షలు ఉన్నవారికే అవకాశం ఉండేది. ఈ క్రమంలోచాలా మందికి ఛాన్స్ దక్కలేదు.. ఇప్పుడు ఆ నిబంధనను తొలగించాలని చూస్తున్నారు.ఆర్థిక స్థోమత ఉంటే చాలు ఎవరైనా వేలంలో పాల్గొనేలా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోందట. ఈ వేలంలో పాల్గొనేవారు ముందుగా విలువలో 10% చెల్లించాలని.. ఒకవేళ ప్లాట్ దక్కకపోతే ఆ డబ్బు తిరిగి ఇవ్వరని చెబుతున్నారు. వేలం ద్వారా ప్లాట్ల కేటాయిస్తే కనుక రూ. 2–4 వేల కోట్ల ఆదాయం వస్తుందని ఒక అంచనా ఉంది. ఈ డబ్బుతో టౌన్‌షిప్‌లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. కొనుగోలు చసిన వారికి కూడా నమ్మకం కలుగుతుంది అంటున్నారు. మరి ఈ ప్లాట్లకు ప్రజల నుంచి ఏ మేరకు స్పందన వస్తుందన్నది చూడాలి. త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేసి ఈ వేలం ప్రక్రియ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# బ్రిడ్జిపై నుంచి పడ్డ కారు.. దానిపై టన్నుల కొద్దీ చువ్వలు.. ఇక్కడే ఓ అద్భుతం



హైదరాబాద్: ఆవగింజంత ఆయుష్షు ఉన్నా వందేళ్లు బతికేయొచ్చనడానికి నిదర్శనం ఈ ఘటన. ఖమ్మం జిల్లా వైరా వద్ద హైవేపై ఉన్న హై లెవెల్ బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వచ్చిన డీసీఎం కారును.. ఇనుప చువ్వలు లోడ్‌తో వెళ్తున్న లారీ డీ కొట్టింది. దీంతో బ్రిడ్జిపై నుంచి 50 అడుగుల లోతులో ఉన్న నదిలోకి లారీ, కారు పడిపోయాయి. కారుపైన పెద్ద సంఖ్యలో ఇనుప చువ్వలు గుట్టగా పడిపోయాయి.. కారులోని వారంతా బ్రతికి బట్టకట్టే ఛాన్స్ లేదని అందరూ అనుకున్నారు. కానీ స్వల్పగాయాలతో అంతా బయటపడ్డారు. ఈ ఘటన అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అంతా ప్రాణాలతో బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఖమ్మం జిల్లా వైరాకు సమీపంలోని హైలెవల్ వంతెన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృత్యుంజయులుగా బయటపడ్డారు. బ్రిడ్జి మీద నుంచి 50 అడుగుల లోతులో ఉన్న నదిలో కారు పడింది. ఆ తర్వాత దానిపై లారీలోని టన్నుల కొద్దీ ఇనుప చువ్వలు పడ్డాయి.. దీంతో కారు నుజ్జునుజ్జయిపోయింది. కారులో ఒకే కుటుంబానికి ఐదుగురు వ్యక్తులు ఉన్నారు. వారెవరికీ ఎలాంటి ప్రాణహానీ కలగలేదు. అందరూ గాయాలతో బయట పడ్డారు. వైరా నదిలో మునిసిపాలిటీ వారు పోసిన చెత్త ఈ ఐదుగురి ప్రాణాలను కాపాడింది. లారీలోని ఇనుప చువ్వలు కారుమీద పడిన సమయంలో కారు చెత్త కుప్పలో కూరుకుపోవడంతో దానిలో ఉన్న ఐదుగురు గాయాలతో బయటకొచ్చారు. ఘటనా స్థలంలో భయానక దృశ్యాలు కనిపించాయి..ఈ ప్రమాదం చూసిన వారు ఒక్కసారిగా భయ బ్రాంతులకు గురయ్యారు. అప్పటికే చిమ్మ చీకట్లు కమ్ముకోవడంతో అసలు ఏమి జరిగిందో తెలియక ఆందోళన చెందారు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే కారులోనివారు కచ్చితంగా మృతి చెంది ఉంటారనుకుంటారు. కానీ వారు మృత్యుంజయులుగా బయట పడటం వారి అదృష్టమేనని అందరూ అనుకున్నారు.కారులో ఉన్న మొగిలిశెట్టి కోటేశ్వరరావుకు ఓ మాదిరి గాయాలు కాగా ఆయన కుమారుడు మొగిలిశెట్టి రాజశేఖర్, కోడలు గీత, మనవడు,మనుమరాలు తేజస్, జ్యోతి స్వల్పగాయాలతో బయటపడ్డారు. కోటేశ్వరరావును ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ప్రధాన హైవే కావడంతో కొన్ని కిలోమీటర్లు మేర.. వాహనాలు నిలిచి పోయి. .ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేసి.. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు..ఈ ప్రమాద ఘటన చూసి ఇది నిజమా..ఏదైనా సినిమాలో సన్నివేశమా..అని చర్చించికుంటున్నారు. బ్రిడ్జి పై నుంచి నదిలో పడి.. ప్రాణాలతో బయటకు రావడం చూస్తే నిజంగా అదృష్టవంతులు..మృత్యుంజయులే..అంటున్నారు.

# మట్టి తవ్వుతుండగా ఏదో శబ్దం.. ఇంకాస్త లోతుగా తవ్వగా.. ఆశ్చర్యకర రీతిలో



అమరావతి : కాలక్రమేణా మట్టిలో కలిసిపోయిన అనేక అద్భుతాలు తవ్వకాల్లో తరచూ బయటపడుతూ తమ ఉనికిని చాటుకుంటాయి. పురాతన విగ్రహాలు.. చారిత్రక అవశేషాలు ఎన్నో బయటపడుతున్నాయి. తాజాగా బీహార్ రాష్ట్రంలోని జముయి జిల్లాలోని మంజోష్ గ్రామంలో ఇటీవలి తవ్వకాల సమయంలో ఒక అరుదైన ఘటన వెలుగుచూసింది. ఓ పురాతన విగ్రహం బయటపడింది. ఈ విగ్రహం సుమారు 1,700%-%1,800 సంవత్సరాల నాటి పాళ వంశం ప్రారంభ కాలానికి చెందినదిగా నిపుణులు భావిస్తున్నారు. శివుడు, పార్వతిదేవి ఒకే రూపంలో ఉన్న ఉమామహేశ్వర విగ్రహం గ్రామస్థులను, అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఖైరా టోళాలోని కోల్హువా పోఖర్ సమీపంలో కొంతమంది గ్రామస్తులు తవ్వకాలు జరుపుతుండగా ఒక శబ్దం వినిపించింది. ఇంకాస్త తవ్వగా అందమైన పురాతన విగ్రహం వెలుగుచూసింది. ఈ విషయం గ్రామంలో వెంటనే వ్యాప్తి చెందింది. దీంతో జనాలు పెద్దసంఖ్యలో అక్కడకు చేరుకున్నారు.గ్రామస్థులు ఈ విగ్రహాన్ని స్థానిక ఆలయం వద్ద ప్రతిష్ఠించి పూజలు ప్రారంభించారు. ఈ విషయం అధికారులకు చేరడంతో పోలీసులు గ్రామానికి చేరుకుని, ఈ విగ్రహాన్ని మ్యూజియంకు అప్పగించాలని కోరారు. ఇది జాతీయ వారసత్వం కాబట్టి శాస్త్రీయంగా సంరక్షించాలనే ఉంటుందని వారికి వివరించారు. అయితే విగ్రహం తమ దేవతా విశ్వాసానికి సంబంధించినది.. తమ గ్రామంలోనే ఉండాలని పట్టుబట్టారు. అధికారులు, గ్రామస్థుల మధ్య వాడీవేడీ చర్చ జరుగుతుంది.బీహార్ మ్యూజియంకు చెందిన పురావస్తు నిపుణుడు డా. రవి శంకర్ గుప్త ఈ విగ్రహాన్ని పరిశీలించారు. ఇది పాళ వంశపు ప్రారంభకాలానికి చెందినదిగా నిర్ధారించారు. “ఉమామహేశ్వర విగ్రహం హిందూ ధార్మిక కళారూపానికి చెందిన అరుదైన, మహత్తర నిధి,” అని ఆయన తెలిపారు. విగ్రహంపై శివుడు నందిపై, పార్వతిదేవి సింహంపై కూర్చున్నట్లుగా ఉంది. శివుని జటాలు స్పష్టంగా చెక్కబడి ఉంటే.. పార్వతి దేవీ అందమైన నగలు, హారాలు, చెవిపోగులు, కాలు గజ్జెలతో అలంకరించబడి, లలితాసనంలో శివుని వైపు చూస్తూ ఉన్నారు. ఇలాంటి విగ్రహాలు చాలా అరుదైనవని డా. గుప్త చెప్పారు.ఈ విగ్రహాన్ని గ్రామంలోనే ఉంచి గుడి కట్టి పూజలు చేయాలా లేదా శాస్త్రీయ సంరక్షణ కోసం మ్యూజియంకు అప్పగించాలా అన్న అంశం గ్రామస్థుల, అధికారుల మధ్య చర్చకు దారితీసింది. ఈ అంశంపై ఇంకా అధికారిక నిర్ణయం వెలువడాల్సి ఉంది.

# రాత్రికి రాత్రే శవాన్ని పూడ్చిపెట్టారు.. తెల్లారే భోజనాలు పెట్టారు.. ట్విస్ట్ ఏంటంటే..

విజయనగరం : జిల్లాలోని పూసపాటిరేగ మండలం కోనాడలో బొడ్డు భూలోక అనే వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. బొడ్డు భూలోక మృతి ఇప్పుడు జిల్లాలో కలకలం రేపింది. మృతుడు భూలోక, భూలోకమ్మ దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉనారు. భూలోక భార్య భూలోకమ్మ గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. భూలోకమ్మ మరణంతో ముగ్గురు పిల్లల ఆలనాపాలనా చూడటం భూలోకకి కష్టతరంగా మారింది. దీంతో ముగ్గురు పిల్లలు ప్రభుత్వ హాస్టల్స్‌లో ఉండి చదువుకుంటున్నారు. ఈ క్రమంలోనే వేసవి సెలవులు కావడంతో ముగ్గురు పిల్లలు తండ్రి వద్దకు వచ్చి ఉంటున్నారు. అయితే భూలోక మద్యానికి బానిసై నిత్యం మద్యమత్తులో ఉంటున్నాడు.. మద్యం తాగి పిల్లలను కూడా దుర్భషలాడుతుంటాడు. అలా శనివారం రాత్రి కూడా మద్యం మత్తులో ఇంటికి వచ్చిన భూలోక తనతో తెచ్చిన చేపలను పెద్దకూతురు అనూషకు ఇచ్చి వండమని చెప్పాడు. కూరకు కావలసిన సరుకులు కొనడానికి వంద రూపాయలు ఇచ్చి షాప్ కి వెళ్లి తీసుకురమ్మని చెప్పాడు. అలా షాప్ కి వెళ్లి వచ్చిన అనూష తండ్రికి డబ్బు లెక్కసరిగా చెప్పలేకపోవడంతో ఆమెను దుర్భాషలాడటం ప్రారంభించాడు. ఈ క్రమంలోనే అటుగా వచ్చిన అనూష మేనమామ సూరిబాబు చూసి ఎందుకు ఎప్పుడు పిల్లలను తిడతావని భూలోకతో గొడవపడి అక్కడ నుండి వెళ్ళిపోయాడు.అయితే తనతో గొడవపడ్డ సూరిబాబు పై పగతో రగిలిపోయిన భూలోక మరోసారి మద్యం తాగి సూరిబాబు వద్దకు వెళ్లి కర్రతో దాడి చేసి తలపగలకొట్టాడు. దీంతో సూరిబాబు ఆసుపత్రి



పాలయ్యాడు. ఇదే విషమాన్ని తెలుసుకున్న సూరిబాబు బంధువులు బొడ్డు చిన భూలోక, బొడ్డు అశోక్, బొడ్డు అప్పలస్వామిలు భూలోక వద్దకు వెళ్లి అతని పై దాడి చేశారు. దీంతో మనస్తాపానికి గురైన భూలోక రాత్రి పది గంటల సమయంలో ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. ఆ సమయంలో ప్రక్కనే ఉన్న భూలోక బంధువులు మందలించి ఆత్మహత్య చేసుకుంటున్న భూలోకను కాపాడారు. అనంతరం భూలోక వద్దకు వచ్చి భూలోక తండ్రి కొంతసేపు మాట్లాడి అనంతరం అర్ధరాత్రి రెండు గంటల వరకు మద్యం తాగి పడుకున్నారు.ఆ మరుసటి రోజు తెల్లవారుజామున నూకరాజు అనే కాంట్రాక్టర్ వచ్చి భూలోకను తనతో పాటు పనికి తీసుకెళ్ళటానికి వచ్చి పిలిచాడు. అయితే భూలోక పలకకపోవడంతో ఇంట్లోకి వెళ్లి చూడటంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించాడు. దీంతో నూకరాజు వెంటనే భూలోక కుటుంబసభ్యులకు చెప్పడంతో వారంతా వచ్చి భూలోక మృతదేహాన్ని క్రిందకి దించి ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు నిర్ధారణకు వచ్చారు. అయితే భూలోక కుటుంబసభ్యుల మూఢనమ్మకం గ్రామస్తుల అలజడికి దారితీసింది. అర్ధరాత్రి చనిపోయిన వ్యక్తిని రాత్రికి రాత్రే అంత్యక్రియలు చేయాలని, అలా కాకుండా తెల్లవారి అంత్యక్రియలు చేస్తే అరిష్టమని భావించారు. దీంతో భూలోక తండ్రి భూలోక మృతదేహాన్ని రాత్రికి రాత్రే అంత్యక్రియలు చేసి తెల్లవారిన తరువాత చావు భోజనాలు కూడా పెట్టారు.అంతవరకు బాగానే ఉన్నా ఆ తరువాత రోజు ఉదయం భూలోక తండ్రి అప్పన్న భూలోక మృతి పై అనుమానాలు ఉన్నాయని, భూలోకది హత్య కావచ్చని, అందుకు కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు మేరకు గ్రామానికి చేరుకున్న పోలీసులు పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి అనంతరం పోస్ట్ మార్టం చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు పలు కోణాల్లో విచారించారు.భూలోకకు అప్పు ఇచ్చిన కాంట్రాక్టర్ నూకరాజు తన డబ్బులు తనకు ఇవ్వమని హెచ్చరించడంతో చేసేదిలేక నూకరాజు, భూలోక తండ్రి కలిసి కొత్త ఎత్తు వేశారు.. భూలోక పై దాడి చేసిన సూరిబాబు, అతని బంధువులు పై కేసు పెడితే రాజీ పడటానికి కొంత డబ్బు ఇస్తారని, ఆ డబ్బుతో నూకరాజు అప్పు తీర్చవచ్చని ప్లాన్ చేసి సూరిబాబు, చిన భూలోక, అశోక్ ల పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గుర్తించారు. చివరికి భూలోక ఆత్మహత్య చేసుకుని మృతిచెందినట్లు పోలీసులు నిర్ధారించారు. దీంతో భూలోక బంధువులు ఊపిరి పీల్చుకున్నారు.

# 3వేలకు చేరువలో ఉధృతంగా కరోనా కేసులు.. లాక్ డౌన్ పై చర్చ!

అమరావతి : భారతదేశంలో కరోనా మహమ్మారి విజృంభిస్తోంది. రోజురోజుకీ కరోనా కేసులు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు కరోనా కేసులు పెరుగుతున్న ప్రజలలో మాత్రం సామాజిక దూరం పాటించాలని, మాస్కులు ధరించాలని అవగాహన మాత్రం పెరగడం లేదు. ప్రస్తుతం దేశంలో కరోనా యాక్టివ్ కేసులు మూడు వేలకు చేరువలో ఉన్నాయి.

దేశంలో భారీగా కరోనా కేసులు

భారతదేశంలో నేడు 2,710 కరోనా యాక్టివ్ కేసులు నమోదైనట్టు తాజాగా కేంద్ర ఆరోగ్య శాఖ గణాంకాలు వెల్లడించాయి. కేరళ, ఢిల్లీ, మహారాష్ట్రలో అత్యధికంగా కరోనా కేసులు నమోదైనట్టు ఆరోగ్యశాఖ వివరాలు వెల్లడించాయి. కేరళలో ఇప్పటివరకు 1147 కరోనా కేసులు నమోదు కాగా, మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294, గుజరాత్లో 223, కరోనా యాక్టివ్ కేసులు నమోదైనట్టు కేంద్ర ఆరోగ్యశాఖ లెక్కల్లో పేర్కొంది.

**కరోనా కారణంగా ఇప్పటివరకు మరణాలు ఇలా**

ఇక ఇప్పటివరకు కరోనా కారణంగా దేశవ్యాప్తంగా ఏడుగురు మృతి చెందినట్లు గణాంకాలు వెల్లడించాయి. మే 26వ తేదీన దేశవ్యాప్తంగా 1010కరోనా కేసులు నమోదు కాగా, కేవలం నాలుగు రోజుల వ్యవధిలో 2,710కరోనా యాక్టివ్ కేసులు నమోదు కావడం గమనార్హం. ఇక కరోనా మహమ్మారి కారణంగా ఇప్పటి వరకు దేశంలో చనిపోయిన ఏడుగురిలో మహారాష్ట్రలో ఇద్దరు మృతిచెందగా, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలలో ఒక్కొక్కరి చొప్పున మృతి చెందారు.

కరోనా కొత్త వేరియంట్ తో ఈ లక్షణాలు

ఇక ఇప్పటివరకు కరోనా కారణంగా మృతి చెందిన వారు ఎక్కువ మంది వృద్ధులే కావడం గమనార్హం. ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్నటువంటి కొత్త వేరియంట్ జేఎన్ వన్ వేరియంట్ గా చెబుతున్నారు. ఈ వేరియంట్ కారణంగా జ్వరం, గొంతు నొప్పి , తలనొప్పి, ముక్కు కారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. ఆకలి లేకపోవడం. వికారం, విపరీతమైన అలసట. జీర్ణాశయ సమస్యలు వంటి లక్షణాలు వస్తాయని చెబుతున్నారు.

**పెరుగుతున్న కరోనా కేసులతో లాక్ డౌన్ పై చర్చ**





అయితే కరోనా కొత్త వేరియంట్ కు సంబంధించిన లక్షణాల గురించి ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. ఇదే సమయంలో కరోనా కేసులు ఎక్కువగా నమోదవుతున్న క్రమంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కూడా ఉందని సూచిస్తున్నారు. ఇక తాజా కేసుల పెరుగుదలతో మరోమారు లాక్ డౌన్ పై చర్చ జరుగుతుంది, కేసుల కట్టడికి లాక్ డౌన్ పెట్టే అవకాశం ఉందా అన్నది అందరూ చర్చిస్తున్నారు.

# వరుస కేసుల వేళ కూటమికి జగన్ రిటర్న్ గిఫ్ట్ - ముహూర్తం ఫిక్స్..!

అమరావతి : ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసు కొంటోంది. మూడు పార్టీలు తమ భవిష్యత్ కోసం కొత్త వ్యూహాలను అమలు చేస్తున్నాయి. వైసీపీ లక్ష్యంగా టీడీపీ ప్రణాళికలు సిద్దం చేస్తోంది. బీజేపీ పూర్తిగా పట్టు పెంచుకుంటోంది. కూటమి పాలన పైన ప్రజల్లో వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉందని జగన్ అంచనా వేస్తున్నారు. వరుస కేసుల తో తమ పార్టీ కేడర్ ను ఇబ్బంది పెడుతున్నారని భావిస్తున్న జగన్.. ఇక ప్రభుత్వం పై పోరు బాట కు సిద్దమయ్యారు. ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. ఇందు కోసం దాదాపు ముహూర్తం ఖరారైంది. ముందుగా కూటమి కంచుకోటల పైనే జగన్ ఫోకస్ చేసారు.

**జగన్ కీలక నిర్ణయం**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి కానుంది. జూన్ 12 తో కూటమి ప్రభుత్వం కొలువు తీరి సంవత్సరం అవుతుంది. ఈ ఏడాది పాలన పైన ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని జగన్ అంచనాగా కనిపిస్తోంది. హామీల అమలు లో వైఫల్యం.. రెడ్ బుక్ పేరుతో వరుస కేసులతో పాలన పూర్తిగా వదిలేసారని జగన్ ఆరోపిస్తున్నారు. పార్టీ నేతలు.. కేడర్ పైన కేసులతో రాజకీయ ప్రతీకారానికి దిగుతున్నారని జగన్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. అధికారంలో ఉన్న సమయంలో పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరిగిందని.. ఈ సారి ఖచ్చితంగా కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందని జగన్ హామీ ఇస్తున్నారు. ఈ ఏడాది కాలంలో



జగన్ పరామర్శలకు మాత్రమే జిల్లాలకు వెళ్లారు. ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**ప్రజల్లోనే ఉండేలా**

జగన్ సంక్రాంతి నుంచే జనంలోకి వెళ్లాలని.. ప్రతీ పార్లమెంట్ పరిధిలో కార్యకర్తలతో రెండు రోజు ల పాటు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ప్రభుత్వానికి ఏడాది సమయం కూడా ఇవ్వకుండా ప్రజల్లోకి వెళ్లటం సరి కాదనే అభిప్రాయం పార్టీ సీనియర్ల నుంచి వ్యక్తం అయింది. దీంతో ,జగన్ జిల్లాల పర్యటనలు వాయిదా పడ్డాయి. ఇక.. వరుసగా పార్టీ నేతల పైన కేసులు నమోదు అవుతున్న వేళ పార్టీ కేడర్ లో మనోధైర్యం నింపాల్సిన అవసరం పైన పార్టీ ముఖ్య నేతలతో జగన్ తాజాగా చర్చించారు. అదే సమయంలో ప్రభుత్వానికి ఏడాది సమయం పూర్తి కావటంతో ఇక ప్రజల్లోకి వెళ్లాలని.. జిల్లాల వారీగా పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించే లా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు దాదాపు ముహూర్తం ఫిక్స్ చేసారు.

**కూటమి కంచుకోటల్లో**


ఇక నుంచి జిల్లాల్లోనే ఉండటం ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచాలని జగన్ భావిస్తున్నారు. కేసులు.. హామీల విస్మరణ గురించి నిలదీయాలని డిసైడ్ అయ్యారు. జూలై 8న వైఎస్సార్ జన్మ దినం నాడు జగన్ జిల్లాల పర్యటన ప్రారంభించాలని సూత్ర ప్రాయంగా నిర్ణయించినట్లు పార్టీ నేతల సమాచారం. తొలి విడతలో కూటమి కంచుకోటల్లోనే జగన పర్యటన ఉండేలా షెడ్యూల్ సిద్దం చేస్తున్నారు. అక్కడే తమ బలం చాటాలని భావిస్తున్నారు. అదే విధంగా ప్రతీ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతోనూ సమావేశం కానున్నారు. గోదావరి లేదా శ్రీకాకుళం జిల్లా నుంచి జగన్ పర్యటనలు ప్రారంభం కానున్నాయి. వచ్చే వారం పల్నాడు పర్యటన తరువాత జగన్ జిల్లాల పర్యటన పైన అధికారికంగా నిర్ణయం వెలువరించే అవకాశం ఉంది.

# Bangladesh on edge: Election deadlock sparks tensions

Key power centers are issuing conflicting ultimatums, while suspicions of delay, conspiracy, and unrest simmer just beneath the surface. With Yunus' interim Government under increasing pressure and opposition factions threatening agitation, Bangladesh appears poised for a showdownIs turmoil brewing in Bangladesh? According to a report in The Daily Star of May 28, 2025, Muhammad Yunus, on a four-day visit to Japan at the time of writing, told former Japanese prime minister and Japan-Bangladesh Parliamentary Friendship League President, Taro Aso, that elections to Bangladesh's National Parliament will be held by June 2026, under any circumstance. Yunus, who, as chief adviser, is the head of Bangladesh's interim Government, had further said that the interim administration was focusing on three priorities — reforms, the trials of the perpetrators of political violence and the forthcoming national elections.According to a report in the Dhaka Tribune of the same date, echoing Yunus, his press secretary, Shafiqul Alam, said after his meeting with Taro Aso, that Yunus was moving forward with three specific agendas — reform, trial (of fascist elements), and election. "He will announce a specific date for the elections once everything is ready."On the other hand, addressing virtually from London, a rally organised by three front organisations of the Bangladesh Nationalist Party (BNP) — the Chhatra Dal, the Jubo Dal and the Swechhasebak Dal — the party's acting chairman, Tarique Rahman, said on May 28, "We call on the interim Government: national elections must be held by this December." Emphasising that elections must take place "within this time-frame," he asked his "dear countrymen" to prepare to ensure that national elections were held by December. Alleging that certain factions within the Government were conspiring to delay the elections, he added, "It appears that efforts to stall the upcoming election have already begun. The future of the election seems entangled in endless debates over so-called minor and major reforms. People are beginning to believe that these reform discussions are merely tactics to buy time, and that some within and outside the interim Government may have ulterior motives."Earlier, addressing virtually a discussion marking the 18th anniversary of the founding of the National People's Party in Dhaka, on May 25, 2025, he had called for constructive criticism of the Government, irrespective of whether it was an elected Government, an interim Government or a caretaker Government.The country's people were not at the mercy of the Government, which must fulfil their legitimate demands.According to a report published in Prothom Alo English, the English language edition of Bangladesh's leading Bengali daily, Prothom Alo, General Waker-Uz-Zaman, the country's Chief of Army Staff, had said during an address to Bangladesh Army officers of different ranks stationed in Dhaka, on May 21, 2025, that the next national election should be held by December 2025. Noting that his stance on the issue remained unchanged, he added that it was the right of an elected Government to determine the country's future course.General Waker-Uz-Zaman also stated that a decision regarding the transfer of the control of the New Mooring Container Terminal (NCT) at Chattogram port to foreign entities, should be taken by a political Government, which should also decide on facilitating the establishment of a humanitarian corridor for the passage of aid to Myanmar's Rakhine state. Regarding the much-vaunted reforms, he said he had no idea of what they were as he was not consulted about them. The National Citizen Party, established on February 28, 2025, by the students who were at the forefront of the movement that ousted Sheikh Hasina, is apparently in no hurry to hold the elections. According to a report in The Daily Star of April 17, 2025, Nahid Islam, the party's convenor, told the press in Dhaka on April 16, that the administration was helping the BNP and free and fair elections were not possible under it. He also said that his party sought fundamental reforms leading to qualitative changes in the state. Moving towards elections without structural changes would be dangerous for the country and his party would have to consider whether to participate in such an election or not. According to another report in The Daily Star of April 21, 2025, Nasiruddin Patwari, the NCP's Chief Coordinator, who met Bangladesh's Chief Election Commissioner (CEC) at the head of a delegation of his party, had urged him to hold the election only after the full implementation of electoral reforms, which should be possible under the timeframe suggested by Yunus. Other NCP leaders have said that elections should be held only after the trial and punishment of Sheikh Hasina and other Awami League leaders (whom they have proclaimed mass murderers).Clearly, there are two divergent positions — one by Yunus and the student leaders, and the other by the BNP and the Bangladesh Army — on the timing of the elections. The Jamaat-e-Islami Bangladesh, extremely close at one time to the BNP when it had two important ministers in the coalition Government headed by its leader, Begum Khaleda Zia, is leaning towards Yunus, stating the latter's choice of the time for the next parliamentary elections was acceptable to it.The party, which is in close touch with other fundamentalist Islamic political organisations and parties like the Hefazat-e-Islam and Islami Andolan Bangladesh, is clearly keeping its options open. On the other hand, relations between Yunus, the BNP and the army are not of the friendliest kind. Aligned with Yunus is the Council of Advisers running the interim Government and the National Citizen Party. Things are turning increasingly nasty. According to a report in Dhaka Tribune, Zainul Abedin Farroque, a member of the BNP Chairperson's Advisory Council, told a rally on March 12, 2025, that the new party (NCP) was now trying "to create chaos to delay the election...

# The evolution of state-controlled humanity

Today, as predictive policing, biometric surveillance, and algorithmic profiling silently erode human dignity, we must confront a stark truth: the architecture of inhumanity has evolved, not ended Last week, Japan released the service records of officers and soldiers before its defeat in 1945, made public on May 15 by the country's National Archives. The documents revealed that some personnel were assigned to clandestine units in China: one in Nanjing, identified as Unit 1,644, and another in Guangzhou, numbered 8,604. The military personnel in these units reportedly conducted bacteriological experiments on human subjects. Until now, only Unit 731, located near Harbin — now in China's Heilongjiang province — was known for carrying out such activities from 1938 until the end of the Second World War." The service records confirm the existence in China of a network of units conducting these experiments and coordinating their activities," explained Katsuo Nishiyama, emeritus professor at Shiga University of Medical Science and a specialist in Japan's imperial-era biological weapons programmes. Units 1,644 and 8,604 — with the one in Nanjing being the largest — were overseen, like Unit 731, by the Tokyo-based Epidemic Prevention and Water Purification Department.Their primary activity reportedly involved experimenting on humans to enable Japan to develop biological weapons, in flagrant violation of the 1925 Geneva Protocol prohibiting chemical and biological warfare. Yet the significance of this week's release gains graver depth when juxtaposed with the declassified "Top Secret" CIA correspondence from 1947, in which Shiro Ishii — the commanding figure of Unit 731 — is directly implicated in aerial dispersion of plague-infested fleas and cholera bacteria over Chinese cities.In one instance, 70 kilograms of typhoid and five kilograms of cholera bacilli were manufactured and released by Ishii and 100 subordinates in Hangzhou. In another, experiments using anthrax and plague bacilli on condemned Manchurian prisoners were personally supervised by Ishii and his staff. The American legal section in Tokyo, reporting these atrocities, concluded that Ishii's group had likely violated rules of land warfare but crucially, advised no prosecutions, citing the need for corroboration.That corroboration never came. What did come was immunity, offered quietly by US occupation authorities in exchange for data. There is an unsettling quality to the revelation, not because it surprises us, but because it reminds us of how efficiently modern states have learned to obscure their darkest pursuits behind the sterile veneer of bureaucratic documentation. We are no longer startled by the grotesque — we are merely resigned to its recurrence. What Unit 731, and now Units 1,644 and 8,604, represent is not merely historical horror but the forebear of a continuously evolving paradigm of institutionalised cruelty — an apparatus where the individual ceases to be human and is instead transmuted into a datum, a utility, a variable in a clandestine calculus of power.The atrocities committed by these units were not anomalies of madness; they were clinically executed projects of rationalised inhumanity. Vivisections without anaesthesia, frostbite studies on bare limbs, forced plague infections, weaponisation of cholera through aerial dispersal — these were not the sadistic whims of deranged soldiers but calculated scientific undertakings, sanctioned at the highest echelons of military command. When former assistants recall slicing open conscious prisoners as a matter of scientific routine, when the nomenclature of "maruta" — wooden logs — is used to refer to living human beings, we are not witnessing a collapse of civilisation but its macabre reconfiguration. The human subject was rendered not just disposable, but conceptually void. There was no crime, for there was no victim — merely an object, a component, a specimen. It would be a profound error to treat this as a pathology unique to Imperial Japan. State-



sponsored erasure of personhood is not a historical relic. It is a modality — mutable, adaptive, and increasingly sophisticated. Where once scalpels and serums sufficed, today's instruments of control are algorithms, neural interfaces, predictive policing matrices and biometric surveillance. The sinews of tyranny have grown digital. The terror of Unit 731 was visceral, it bled, it screamed. The terror of the modern surveillance state is silent and seamless. It categorises rather than dissects, but the telos remains the same: to redefine the human not as a sovereign moral entity, but as an input to a system. The apotheosis of the state is not its capacity to kill, but its ability to render lives irrelevant except as data points. Drones do not deliberate the value of human life; they execute based on geofenced logic. Predictive policing does not inquire about innocence; it infers guilt from behaviour correlations.Social credit systems do not discern the soul of a citizen; they tabulate conformity and punish deviation. These are not speculative dystopias. They are extant practices, legitimised under the aegis of security, efficiency, and progress. The biologically programmed disregard for ethical limits seen in Unit 731 found its outrageous apogee in a scalpel carving through living flesh. Today, that disregard finds new form in facial recognition systems that can trigger detainment for dissent, in AI models that silently filter refugees from digital asylum queues, and in neural marketing that subtly hijacks cognition to monetise impulse. What distinguishes today's iteration of state violence is its ideological hygiene.The horror is antiseptic and anonymised. Whereas Ishii's atrocities left charred remnants and eyewitnesses, our age's ethical transgressions are encoded in machine learning protocols, buried in terms and conditions, and obfuscated by the language of optimisation. We no longer need euphemisms like "maruta" — the human subject disappears not through crude renaming but through the algorithmic excision of identity itself. Japan's post-war evasion of justice for Unit 731 exemplifies how historical crimes are not merely covered up, but strategically repurposed.The US, in its Cold War paranoia, traded immunity for Ishii's "research". Here, too, lies a universal pattern: when power converges with information, morality is sidelined. And yet, a culture that never reckons with its past cannot apprehend the shape of its future. The denial of Unit 731's legacy, the institutional amnesia surrounding the biological experimentation programmes, and the deliberate reintegration of war criminals into academic and industrial life — all these signal a deeper malaise. It is not just that crimes were committed, but that the moral infrastructure of accountability was never built.The machinery of forgetting was as meticulous as the machinery of death. Today, this machinery has been automated. Today, individuals face a state that no longer relies on physical force but on predictive data and emotion recognition. Borders are controlled by neural networks, and social order is shaped by engagement metrics.Our right to privacy fades daily through devices we willingly carry. We live in an age where code, not just Governments, defines us — deciding mortgages, profiling travellers, and monitoring communities. These informational eugenics focus on behaviour, not biology, with efficiency replacing cruelty. Sovereignty now lies in modelling and controlling life, where humans are measured by machines beyond our understanding.

# Between Chaos And Democracy: Libya At Crossroads Again

Following clashes between armed groups and militias in Tripoli Libyans have protested and called for political changeIt may be comparatively calm this week but Libya's western capital Tripoli remains in turmoil.Earlier in May, violence broke out between armed groups and pro-government forces after Prime Minister Abdul Hamid Dbeibah issued a decree ordering the dismantling of armed militias, including the influential Stabilization Support Apparatus, or SSA, militia. The head of the SSA was killed.According to the UN, the resulting violence killed eight civilians in Tripoli. Later another 58 bodies were found in a hospital under the SSA's control,"The latest fighting in Tripoli that resulted in civilian casualties is a strong indication of the fragility of the situation," Hanan Salah, Libya researcher and associate director in the Middle East and North Africa division at Human Rights Watch, told DW. "The sheer recklessness of the warfare that Human Rights Watch documented in the middle of civilian neighborhoods shows the blatant disregard these armed groups have for the life and livelihoods of civilians," she said.Since 2014, Libya has been split into two, with opposing governments located in the east and west of the country. A United Nations-backed administration known as the Government of National Unity is based in Tripoli in the west and headed by Dbeibah. Its rival, known as the House of Representatives, is based in the east, in Tobruk and headed by Prime Minister Ossama Hammad. He is supported by former warlord-turned-politician Khalifa Haftar.In the east, Haftar has managed to consolidate control over various armed militias under his command, ruling with an iron fist. In the west, Dbeibah has tolerated different militias competing. Observers say the recent fighting in Tripoli indicates that Dbeibah is now trying to do the same as Haftar and consolidate control over militias in the west too.In mid-May, the fighting ended after a few days with an undisclosed agreement between the militias and Dbeibah's administration. It was followed by popular protests. People demanded national elections as well as a return to the drafting of a constitution: Both were halted when a peace process under UN leadership failed in December 2021.Thousands also called for a Dbeibah's resignation.Dbeibah did not address those calls. In a televised speech he said, "we will welcome all those who choose to stand with the state… and we will sideline those who resort to blackmail and corruption. Our goal is a Libya free of militias and corruption."Observers agree that Dbeibah's key objective is likely to consolidate power and influence.In May thousands of Libyans called for Prime Minister Abdul Hamid Dbeibah s resignationUnsolved problems"In recent years the conflict [in Libya] has been frozen as the spoils have been divided among the various actors," Tim Eaton, a senior research fellow with the Middle East and North Africa programme at London-based think tank Chatham House, said.Over time, "these groups had been competing against one another to grab ever greater parts of the Libyan state," he told DW.In a recent piece for the think tank's website, Eaton wrote that the contest had been exacerbated this May over "a dispute over control of a state institution, the Libyan Post, Telecommunications and Information Technology Company, which operates valuable monopolies in the telecommunications sector."In his view, the current situation is very perilous. "There clearly is a threat of a slide into another bout of civil war," he told DW.But, Eaton and other experts say, there's also some hope."There is a real shot for the UN to capitalize on this moment to make some political progress," Eaton told DW. "This set of actions also seems to present an opportunity to reinvigorate the political track. When there were other outbreaks of significant conflict in Tripoli in 2014 and 2020, political change did follow," he pointed out.In 2014, fighting in Tripoli ended with the country splitting in half. In 2020, a UN-led political process to appoint a new government was started.This month's crisis could well "represent a significant opportunity to begin changing the course of events by moving toward holding parliamentary and presidential elections," agrees Mohammed al-Dairi, a former foreign minister for the Tripoli-based government in the east. "The first step in this direction is the formation of a unified government that ends the institutional division currently plaguing our country," he told DW.Meanwhile, the United Nations Support Mission in Libya, or UNSMIL, first launched in 2011 to help facilitate a political process that would lead to democratic elections in Libya, has published a new report that outlines four options which could serve as a roadmaptowards ending the country's difficult transitional phase.The options include conducting presidential and legislative elections simultaneously or conducting parliamentary elections first, followed by the adoption of a permanent constitution. They also include adopting a permanent constitution before elections, or alternatively establishing a political dialogue committee to finalize electoral laws and define executive authority and a permanent constitution."Libya's parties have to come to a consensus," HRW's Salah points out. "The human rights crisis and political divisions in Libya will not be solved overnight," she told DW. "Conducting free and fair elections is elusive today but at the end of the day, what option do the competing Libyan parties really have?"

# Most Unexpected: Musk Leaves Trump Administration?




As announced by the President of the United States, Donald Trump himself, tech entrepreneur Elon Musk was one of the most integral members of the Trump campaign in the recent American elections.Even after Trump won the election , it was Musk who took care of the major majority of the operations and continued to play decisive role in the government.But the latest news is that Elon Musk, the CEO of Tesla and SpaceX, has decided to leave President Donald Trump's advisory council. Musk made this decision after Trump announced that the United States would withdraw from the Paris Climate Agreement.The Paris Agreement is a global deal between countries to fight climate change by reducing pollution. Musk had hoped to influence the government to stay in the agreement, but after the withdrawal, he said he had no choice but to step down.Musk shared his decision on social media. He wrote, “Climate change is real. Leaving Paris is not good for America or the world.” Many people praised Musk for standing up for the environment. Others said it was the right move because staying in the council would go against his values and business goals. Tesla and SpaceX both focus on clean energy and reducing carbon emissions.By leaving, Musk joins other business leaders who have also left the advisory council for similar reasons. This is a rather unexpected decision from the Tesla chief.

# I stopped India-Pakistan war! Trump makes big claim again!



It is already known that the President of the United States, Donald Trump has been making tall claims about the prevailing situation between India and Pakistan. He has addressed this topic now again after the issue has subsided, and there is no debate on the same.Trump has stated that he played a crucial role in India and Pakistan finding common ground and settling the issue without further escalation or potential consequences."I think the deal I'm most proud of is the fact that we're dealing with India, we're dealing with Pakistan, and we were able to stop potentially a nuclear war through trade as opposed through bullets.You know, normally they do it through bullets. We do it through trade. So I'm very proud of that. Nobody talks about it. But we had a very nasty potential war going on between Pakistan and India. And now, if you look, they're doing fine." Trump stated.Trump has again claimed credit for the kind of situation that eventually played out between India and Pakistan. He has stated that the situation between the two countries was not particularly good even a few days ago, but now they are doing absolutely fine.Where it was always going to be a bilateral situation between India and Pakistan, it is strange to see the United States president making so many public statements in this regard.


# Waiting For Visa Slots: What US Government Said?




It is already known that a large portion of the Indian student population has been showing extreme interest in travelling to the United States for higher studies. This tradition is catching up almost on a daily basis as we are seeing many students travelling abroad and particularly to the United States.In this context, there is a lot of demand for the student visa slots that are being extended by the United States. Students are patiently and perhaps even desperately waiting for the slots to open up.The U.S. Embassy has advised students who want to study in the United States to regularly check the official website for visa interview slots.Many students are planning to travel for the new academic year, so there is a high demand for visa appointments. The Embassy said that new interview slots will be added from time to time, and students should keep checking for availability.They also warned students not to depend on agents or middlemen. There are many cases of fraud, and students can lose their money or miss their chance to get a visa. The safest way is to apply through the official U.S. travel website and avoid anyone offering guaranteed appointments for a fee.The Embassy is working to make the visa process smoother and to support genuine students who want to study in the U.S. They are adding more interview slots and doing their best to help students reach their universities on time for the academic year.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







## ఒకే ఇన్నింగ్స్‌తో చరిత్ర సృష్టించిన హిట్ మ్యాన్



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రతి సీజన్‌లో చాలా మంది ఆటగాళ్లు తమ అద్భుతమైన ప్రదర్శనతో ముఖ్యాంశాలలో నిలుస్తారు. కానీ తమ అద్భుతమైన ప్రదర్శనతో జట్టును పదే పదే విజయాల వైపు నడిపించి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' టైటిల్‌ను గెలుచుకున్నకొంత మంది లెజెండ్‌లు ఉన్నారు. శుక్రవారం గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన కీలక ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ 51 బంతుల్లో 81 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి తన జట్టును విజయపథంలో నడిపించాడు. ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ విజయం సాధించడంతో రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఈ క్రమంలో ప్రత్యేక జాబితాలో రోహిత్ శర్మ చోటు సంపాదించాడు.

**రికార్డు సాధించిన రోహిత్ శర్మ**

ఐపీఎల్ కెరీర్‌లో రోహిత్ శర్మకు ఇది 21వ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు. ఐపీఎల్‌లో ఎక్కువ సార్లు ఈ అవార్డును గెలుచుకున్న మూడో ఆటగాడిగా రోహిత్ శర్మ నిలిచాడు. రోహిత్ శర్మ ఇప్పటికీ యాక్టివ్ ప్లేయర్‌గా ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరగవచ్చు. ఈ జాబితాలో అగ్రస్థానంలో దక్షిణాఫ్రికా బ్యాటర్ ఏబీ డివిలియర్స్ ఉన్నాడు. ఏబీడీ 25 సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. ఐపీఎల్‌లో చాలా సార్లు ఒంటరిగా మ్యాచ్‌లను గెలిపించాడు. తన జట్టును విజయపథంలో నడిపించాడు. 25 సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకోవడంలో ద్వారా తాను టీ20 ఫార్మాట్‌లో కిరీటం లేని రాజు అని నిరూపించుకున్నాడు.

**రెండో స్థానంలో 'యూనివర్స్ బాస్'**

వెస్టిండీస్ దిగ్గజ ఆటగాడు, యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ ఈ జాబితా 22 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలిచి రెండోస్థానంలో ఉన్నాడు. ఐపీఎల్‌లో తుఫాను ఇన్నింగ్స్‌ను ఎవరూ మరచిపోలేరు. ఇందులో 175 పరుగుల చారిత్రాత్మక ఇన్నింగ్స్ కూడా ఉంది. ఇది ఇప్పటికీ ఈ లీగ్‌లో అతిపెద్ద ఇన్నింగ్స్‌గా నిలిచింది. గేల్ ఐపీఎల్‌లోనే కాకుండా ప్రపంచంలోని ప్రతి టీ20 లీగ్‌లోనూ పెద్ద ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వంటి జట్ల తరపున ఆడుతున్నప్పుడు గేల్ చాలా సార్లు మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ఆడాడు.

## వారి చెత్త ఫీల్డింగ్ వల్లే ఇది సాధ్యమైంది: రోహిత్ శర్మ


ఐపీఎల్ 2025 సిరీస్‌లో ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ కీలక మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ అద్భుతంగా ఆడాడు. 50 బంతుల్లో 81 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్న తర్వాత మాట్లాడుతూ.. తనకు లభించిన అదృష్టాన్ని ఉపయోగించుకుని పరుగులు సాధించానని చెప్పాడు.ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు రోహిత్ శర్మ ఇచ్చిన రెండు క్యాచ్ అవకాశాలను చేజేతులా జారవిడుచుకుంది. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రోహిత్ శర్మ అద్భుతంగా ఆడి హాఫ్ సెంచరీ చేశాడు. ఈ ఏడాది ఐపీఎల్ సిరీస్‌లో ఇది రోహిత్ శర్మకు నాలుగు హాఫ్ సెంచరీ. ఈ ఏడాది తాను కేవలం నాలుగు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశానని రోహిత్ శర్మ అసంతృప్తి వ్యక్తం చేశాడు.దీని గురించి రోహిత్ శర్మ మాట్లాడుతూ.."నేను ఈ సంవత్సరం కేవలం నాలుగు అర్ధ సెంచరీలు మాత్రమే సాధించాను. నేను ఇంకా చాలా స్కోర్ చేయగలనని నాకు అనిపించింది. ఎలిమినేటర్ మ్యాచ్ ఆడటం ప్రాముఖ్యతను బాగా అర్థం చేసుకున్నాను. నేను నా బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నిస్తూనే ఉన్నాను. ఈ రోజు అదృష్టం నా వైపు ఉంది. దాన్ని నేను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాను. నేను దానిని చేయగలిగినందుకు సంతోషంగా ఉంది. నా జట్టు మంచి స్థితిలో ఉంచడం మంచి అనుభూతి. ఇక్కడ కాస్త మంచు కురుస్తుంది కాబట్టి ఇది మాకు సవాలుగా ఉంటుందని మాకు తెలుసు. నేను కొట్టిన షాట్లన్నీ ఇంతకు ముందు చాలాసార్లు కొట్టిన షాట్లే. కానీ దురదృష్టవశాత్తు అవి ఫీల్డర్ల వద్దకు వెళ్లాయి. కానీ ఆ క్యాచ్‌లు మిస్ కావడం నా అదృష్టం" అని రోహిత్ శర్మ పేర్కొన్నాడు.ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 228 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 81 పరుగులు, జానీ బెయిర్‌స్టో 22 బంతుల్లో 47 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 20 బంతుల్లో 33 పరుగులు, తిలక్ వర్మ 11 బంతుల్లో 25 పరుగులు, హార్దిక్ పాండ్యా 9 బంతుల్లో 22 పరుగులు చేశారు. తర్వాత లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 208 పరుగులు మాత్రమే చేసి 20 పరుగుల తేడాతో ఓడిపోయింది.

## ఉప్పెన జంటని ఎవరు కలపరేంటి..?



తెర మీద హీరో హీరోయిన్స్ మధ్య కెమిస్ట్రీ ఎంత బాగా కుదిరితే సినిమా అంత బాగా ఆడియన్స్ లోకి వెళ్తుంది. ఆ హీరో ఈ హీరోయిన్ జోడీ ఎంత బాగుందో ఆ ఇద్దరు కలిస్తే చాలు సినిమా హిట్టే అనేలా చెప్పుకుంటారు. ఐతే ఆల్రెడీ చాలా సినిమాలు చేసిన హీరో, హీరోయిన్స్ కే కాదు తొలి సినిమాతోనే హిట్ పెయిర్ గా అనిపించుకున్న వారికి కూడా ఇలాంటి క్రేజ్ ఏర్పడుతుంది. అలాంటి వారి లిస్ట్ లో ఉన్నారు మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్, మంగుళూరు భామ కృతి శెట్టి. ఉప్పెన సినిమాలో ఈ ఇద్దరి జోడీ ఆడియన్స్ ని ఆకట్టుకుంది.మామూలుగా ప్రేమ కథలు చేస్తేనే ఒక ఇంపాక్ట్ క్రియేట్ అవుతుంది. అందులోనూ ఆ సినిమా సూపర్ బజ్ క్రియేట్ చేసి బ్లాక్ బస్టర్ హిట్ కొడితే ఆ జోడీకి మరింత క్రేజ్ ఏర్పడుతుంది. ఉప్పెన సినిమాతో వైష్ణవ్, కృతిల జంటకి కూడా ఆడియన్స్ లో మంచి క్రేజ్ ఏర్పడింది. బుచ్చి బాబు ఏ ముహూర్తాన ఈ ఇద్దరి జోడీ చేయాలని అనుకున్నాడో కానీ ఇద్దరి జంట సినిమాకు ఎంతో ప్లస్ అయ్యింది. ఐతే ఉప్పెన సూపర్ హిట్ తర్వాత డైరెక్టర్ బుచ్చి బాబు ఏకంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తోనే సినిమా చేస్తున్నాడు.పెద్ది అంటూ ఒక భారీ బడ్జెట్ సినిమా తో రాబోతున్నాడు బుచ్చి బాబు. ఆఫ్టర్ ఉప్పెన కృతి శెట్టి ఒక ఐదారు సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే వాటిలో ఏది ఆమె కెరీర్ గ్రాఫ్ పెంచేందుకు సహకరించలేదు. వైష్ణవ్ తేజ్ కూడా ఉప్పెన తర్వాత చేసిన సినిమాలన్నీ నిరాశపరిచాయి. ఐతే అటు వైష్ణవ్ తేజ్ కి ఇటు కృతి శెట్టికి ఇప్పుడు ఒక అర్జెంట్ హిట్ కావాలి. అదేదో ఇద్దరు కలిసి చేసి మరో హిట్ కొట్టొచ్చు కదా అని సోషల్ మీడియాలో ఆడియన్స్ చర్చిస్తున్నారు.నిజమే ఉప్పెనతో హిట్ పెయిర్ అనిపించుకున్న వైష్ణ, కృతి శెట్టి మళ్లీ కలిసి నటిస్తే తప్పకుండా ఈ కాంబోకి ఆడియన్స్ లో ఒక బజ్ ఏర్పడుతుంది. ఇక మళ్లీ కలిసి ఒక అందమైన ప్రేమ కథ చేస్తే మరో సూపర్ హిట్ కొట్టడం గ్యారెంటీ. మరి ఎందుకు టాలీవుడ్ మేకర్స్ ఈ సూపర్ హిట్ జంటని కలపే ఆలోచన రావట్లేదు అన్నది తెలియట్లేదు. వైష్ణవ్ తేజ్, కృతి కలిసి నటిస్తే ఆ సినిమాకు పాజిటివ్ క్రేజ్ వస్తుంది. ఇక కథ కథనాలు కాస్త యూత్ కి నచ్చే అంశాలు ఉంటే వాళ్లు కోరుకునే సూపర్ హిట్ కొట్టే ఛాన్స్ ఉంటుంది.

## రవితేజ మూవీకి డిఫరెంట్ టైటిల్



హిట్టూ ఫ్లాపుతో సంబంధం లేకుండా మాస్ మహారాజా రవితేజ వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తాడనే విషయం తెలిసిందే. అయితే గత కొన్ని సినిమాలుగా రవితేజకు సరైన హిట్టు పడలేదు. ధమాకా తర్వాత మాస్ మహారాజా చాలా సినిమాలు చేసినప్పటికీ అవన్నీ అతనికి నిరాశనే మిగిల్చాయి. దీంతో నెక్స్ట్ మూవీతో ఎలాగైనా మంచి హిట్ అందుకోవాలని చూస్తున్నాడు రవితేజ.అందులో భాగంగానే రవితేజ తన తర్వాతి సినిమాను భాను భోగవరపు దర్శకత్వంలో చేస్తున్నాడు. మాస్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. మాస్ జాతర టైటిల్ తో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ ను పూర్తి చేయడంలో రవితేజ ప్రస్తుతం బిజీగా ఉన్నాడు. ఆగస్ట్ 27న మాస్ జాతర ప్రేక్షకుల ముందుకు రానుంది.మాస్ జాతర సినిమా తర్వాత రవితేజ తన తర్వాతి సినిమాను సెన్సిబుల్ డైరెక్టర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయనున్న సంగతి తెలిసిందే. జూన్ లో ఈ సినిమా అఫీషియల్ గా స్టార్ట్ కానుంది. ఆ తర్వాత నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలయ్యే అవకాశాలున్నాయి. రవితేజ స్టెల్లర్ పెర్ఫార్మెన్స్ తో ఈ సినిమా మంచి ఎంటర్టైనర్ గా తెరకెక్కనుందని చెప్తున్నారు.ఇదిలా ఉంటే ఈ సినిమా టైటిల్ కు సంబంధించి ప్రస్తుతం ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఫిల్మ్ నగర్ లో వినిపిస్తోంది. రవితేజ– కిషోర్ తిరుమల కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమాకు అనార్కలి అనే టైటిల్ ను మేకర్స్ పరిశీలిస్తున్నారట. అయితే రవితేజ సినిమా టైటిల్స్ ఎప్పుడూ క్యాచీగా ఉంటూ మాస్ గా ఉంటాయి. కానీ ఇప్పుడు మొదటిసారి అనార్కలి లాంటి టైటిల్ ను పరిశీలించడం చాలా డిఫరెంట్ గా కొత్తగా ఉంది. ప్రస్తుతానికైతే అనార్కలి అనేది వర్కింగ్ టైటిల్ మాత్రమేనంటున్నారు. తర్వాత టైటిల్ మారినా ఆశ్చర్యపోనక్కర్లేదు. కేతికా శర్మ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను 2026 సంక్రాంతికి రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

## అనిల్ మరీ ఇంత ఫాస్టా..



భోళా శంకర్ సినిమా తర్వాత ఎంతో ఆలోచించి సినిమాలను సెలెక్ట్ చేసుకుంటున్నాడు మెగాస్టార్ చిరంజీవి. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి చేతిలో రెండు సినిమాలున్నాయి. అందులో ఒకటి విశ్వంభర కాగా రెండోది మెగా157. బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర అనే సోషియో ఫాంటసీ మూవీ చేస్తున్న చిరంజీవి ఆ సినిమా షూటింగ్ ను ఆల్మోస్ట్ పూర్తి చేశాడు.ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి తన ఫోకస్ మొత్తం హిట్ మెషీన్ అనిల్ రావిపూడితో చేస్తున్న మెగా157 సినిమాపైనే పెట్టాడు. ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్ గా నటిస్తోన్న విషయం తెలిసిందే. ఉగాది రోజున పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ సినిమా రీసెంట్ గానే సెట్స్ పైకి వెళ్లింది. మొదటి షెడ్యూల్ లో చిరంజీవి, నయనతార ఇద్దరూ పాల్గొన్నారు.కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా మొదటి షెడ్యూల్ లో చిరూ, నయన్ పై కామెడీ సీన్స్ ను అనిల్ షూట్ చేస్తున్నాడని ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా ఇప్పుడు ఈ షెడ్యూల్ గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ తెలుస్తోంది. రీసెంట్ గానే మొదలుపెట్టిన మెగా157 ఫస్ట్ షెడ్యూల్ అప్పుడే పూర్తైందని తెలుస్తోంది. అనుకున్న దానికంటే ఒక రోజు ముందుగానే అనిల్ దాన్ని పూర్తి చేసినట్టు తెలుస్తోంది.షూటింగ్ కు వెళ్లడానికి ముందే అన్నీ పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసుకోవడం వల్లే అనిల్ ఈ షెడ్యూల్ ను ఇంత త్వరగా పూర్తి చేశాడని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్ ను పూర్తి చేయడమే కాకుండా రెండో షెడ్యూల్ కు రంగాన్ని కూడా సిద్ధం చేశాడట అనిల్. చూస్తుంటే అనిల్ మెగా157ను తన కెరీర్లోనే అత్యంత వేగంగా పూర్తి చేసిన సినిమాగా నిలిపేలా కనిపిస్తున్నాడు.ఈ సినిమాలో చిరూని అనిల్ వింటేజ్ లుక్ లో ప్రెజెంట్ చేయనున్నట్టు తెలుస్తోంది. కేవలం లుక్ మాత్రమే కాకుండా చిరూ గతంలో చేసిన కామెడీని కూడా ఈ సినిమాలో అనిల్ చేయించనున్నాడట. చాలా కాలంగా చిరంజీవి నుంచి ఫ్యాన్స్ మిస్ అవుతున్న కామెడీ యాంగిల్ ను వాడుకుని మెగాస్టార్ ను సరికొత్తగా చూపించబోతున్నాడని సమాచారం. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి రేసులో నిలబెట్టడానికి అనిల్ తన వంతుగా చాలా గట్టి ప్రయత్నాలే చేస్తున్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM